ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY








మంగళవారం 03 ఫిబ్రవరి 2026 | Tuesday 03 February 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 27 సంచిక: 274 | Vol.No 27 Issue No .274 | www.visionandhra.in


## మేడారం జాతర విజయవంతం

- ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక
- మంత్రి సీతక్క వెల్లడి



ములుగు,ఫిబ్రవరి2 : మేడారం సమక్క - సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క ప్రస్తావించారు.

మిగతా 2లో..

### అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి

## వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా

- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్
- రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు

హైదరాబాద్,ఫిబ్రవరి2: తెలంగాణలో





పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది
- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



హైదరాబాద్,ఫిబ్రవరి2 : ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు

మిగతా 2లో..

## మేం గేట్లు తెరిస్తే బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

### మంత్రి అడ్లూరి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,ఫిబ్రవరి2 :మేం గేట్లు ఓపెన్ చేస్తే బీఆర్ఎస్ పార్టీలో ఎవరూ మిగలరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డిని కాదని కేసీఆర్ దగ్గరికి వెళ్లే నేతలు ఎవరూ ఉండరని మంత్రి స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరికలు ఉంటాయని కేసీఆర్ అనడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్.. పదేళ్లలో కాంగ్రెస్ నేతలపై పెట్టిన అక్రమ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా లక్ష్మణ్

మిగతా 2లో..

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8 మంది ఎంపిలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు



జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి2 :రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను

మిగతా 2లో..

## సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

- చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు
- ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా
- కెసిఆర్ విచారణ తరవాత ప్రకటనపై హరీష్ రావు అభ్యంతరం



హైదరాబాద్,ఫిబ్రవరి2 : చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయాంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని

మిగతా 2లో..

### కులం కాదు..

## గుణం చూసి ఓటేయండి

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి2 : మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా

మిగతా 2లో..

## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

- బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు
- ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు



హైదరాబాద్,ఫిబ్రవరి2 : గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక,

మిగతా 2లో..

## వికసిత భారత్ లక్ష్యానికి అనగుణంగా బ్జడెట్

- పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా నిధులు
- గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లు
- బడ్జెట్‌పై ఎంపి పురందేశ్వరి వ్యాఖ్య




న్యూఢిల్లీ,ఫిబ్రవరి2 : వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్ ఉందని బిజెపి ఎంపి పురందేశ్వరి అన్నారు. కర్తవ్య స్ఫూర్తిని కొనసాగించేలా బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ వేదికగా మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు. వరుసగా తొమ్మిది సార్లు బ్జడెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధి కోసం 350 సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. దేశాన్ని నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర

మిగతా 2లో..

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు
- ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు
- లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది
- అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు
- వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



అమరావతి,ఫిబ్రవరి2 : రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర

మిగతా 2లో..

## మేడారం జాతర విజయవంతం

అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

## అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా

రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## మేం గేట్లు తెరిస్తే బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదన్నారు. అక్రమంగా దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. తప్పు చేయకపోతే విచారణకు సహకరించాలి తప్ప.. భయపడటం ఎందుకని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎన్నో దుర్మార్గాలు జరిగాయన్నారు. అవన్నీ బయటపడాల్సి ఉందన్నారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ , నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని విమర్శించారు. ఐటి , పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

## వికసిత భారత్ లక్ష్యానికి అనగుణంగా బ్జడెట్

మోదీకి దక్కుతుందని ఉద్ఘాటించారు. పేదరికం నుంచి 25 కోట్ల మందిని బయటకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిందని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లకుపైగా నిధులు ఇచ్చింది. అమరావతిలో మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించింది. పోలవరం, అమరావతికి కలిపి రూ.3800 కోట్ల వరకు నిధులు వచ్చాయి. 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాలకు నిధులు వస్తున్నాయి. రాష్ట్ర బడ్జెట్‌లోనూ జిల్లాల ప్రస్తావన ఉండదు. కానీ కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రాల వారీగా కాకుండా మంత్రిత్వ శాఖలకు కేటాయింపులు ఉంటాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన మంత్రులను దృష్టిలో ఉంచుకుని.. అక్కడి పరిస్థితుల ఆధారంగా ప్రాజెక్టులకు నిధులు కేటాయించిందని పురందేశ్వరి అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బ్జడెట్ ఉంది. ప్రపంచ అవసరాలకు సరిపడేలా మన దేశంలో యువత ఉన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి జిల్లాలో మహిళలకు హాస్టల్స్ ఏర్పాటు చేస్తుంది. సంప్రదాయ విజ్ఞానం కొనసాగించేందుకు బ్జడెట్‌లో నిధులు కేటాయించారు' అని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని ఎంపీ తెలిపారు. 'చేనేత వృత్తులకు ప్రోత్సాహం కల్పించేలా ఓడీఓపీ ద్వారా చేతివృత్తుల వారికి లాభం చేకూరుతుంది. రాజమండ్రి, కాకినాడతో సహా నగరాల అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కొబ్బరి, కోకో, జీడి మామిడి రైతులకు ప్రోత్సాహం అందించేలా కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కొబ్బరి, కోకో ఉత్పత్తిలో ఏపీ దేశంలో రెండో స్థానంలో ఉంది. అనంతపురంలో మోనోజైట్ నిక్షేపాలు ఉన్నాయి. శ్రీకాకుళం, నెల్లూరులో రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి. డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగించే మినరల్స్ ఏపీలో ఉన్నాయి. వికసిత భారత్ కావాలంటే వికసిత ఆంధ్రప్రదేశ్ కావాలి.. వికసిత రాష్ట్రాలు కావాలి.. ఆ దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని ఎంపీ చెప్పారు.

## కులం కాదు..గుణం చూసి ఓటేయండి

ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరపున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద‌ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు. ఏహిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ఈుజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ పక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళు_న్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యిలు సరికాదు

విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నోసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# లంక బిందెల పేరుతో లక్షల దోపిడి, ఒకరి అరెస్ట్ - ఎస్పి యం రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2(విజన్ ఆంధ్ర) : మృత్యు భయం" చూపి ముంచేశారు.. లంకె బిందెల పేరుతో లక్షల దోపిడీ చేసిన అంతర్ జిల్లా మాయగాడిని కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేశారు. 7 లక్షల నగదు, విలాసవంతమైన కార్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రాణాలు పోతాయని భయం.. క్షుద్ర పూజల పేరిట లక్షల దోపిడీ చేస్తున్న దొంగ బాబా గుట్టురట్టు చేశారు. నిందితుడు పోలీసుల పంజాలో అమాయకత్వమే పెట్టుబడి.. మూఢనమ్మకాలే ఆయుధంగా లక్షల దోపిడీ చేస్తున్న ముగ్గురిలో ఒకరిని అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం పాత్రికేయుల సమావేశంలో ఎస్పి యం రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. తేదీ 26.01.2026 న హెున్నజిపేట్ గ్రామం ధర్పల్లి మండలం నిజామాబాద్ జిల్లా కు చెందిన దుమ్మల్ల బీరవ్వ ఒక వ్యక్తి వాస్తు, క్షుద్ర పూజలు, అతీంద్రియ శక్తులున్నాయని నటిస్తూ, ఇంట్లో "లంకె బిందెలు" ఉన్నాయని, అవి తీసివేయకపోతే కుటుంబంలో మరణం సంభవిస్తుందని భయపెట్టి, పూజల పేరుతో బెదిరించి మొత్తంర రూపాయలు 8,20,000/- తీసుకొని మోసం చేశారు అని డబ్బులు తీసుకున్న అనంతరం నిందితులు ఫోన్‌లకు స్పందించకుండా తప్పించుకున్నారు. అని ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

పిర్యాదురాలు ఇచ్చిన సమాచారం మేరకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంకి చెందిన కడమంచి నర్సింలు,నర్సారెడ్డితో పాటుగా మరో ఇద్దరు వ్యక్తులు కలిసి అమాయక ప్రజలను మూఢనమ్మకాల పూజలు ద్వారా భాదలు తొలుగుతాయని నమ్మించి బంగారం నిధులు తీసి దానికి లక్షలు నగదు మరియు ఆన్లైన్ ద్వారా డబ్బులు లాగుతున్నారని నిర్ధారణకు వచ్చారు.వీరు గత సంవత్సరములో అక్టోబర్ నెలలో భిక్షాటన పేరుతో చిన్న మల్లారెడ్డి గ్రామానికివెళ్లీ అక్కడ లాస్య అనే వారి కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు ముందుగా తెలుసుకొని లాస్య సోదరుడు సురేష్‌కు కిడ్నీ వ్యాధి, తల్లికి కూడా అనారోగ్య సమస్యలు ఉన్నట్టు వారికి ముందుగానే చెప్పడం ద్వారా వారి వద్ద నమ్మకం సంపాదించాడు. అనంతరం, వారి ఇంట్లో"లంకె బిందెలు"ఉన్నాయని, వాటి కారణంగా అనారోగ్యాలు వస్తున్నాయని అవి తీసివేయకపోతే కుటుంబంలో ఎవరో ఒకరు చనిపోతారనిభయపెట్టి రుపాయలు 14,00,000/- వరకు ఖర్చు అవుతుందని చెప్పి 2,93,000/- తీసుకున్నారు.



నిందితుడు వివరాలు:

కడమంచి నర్సింలు అలియస్ నర్సారెడ్డి తండ్రి దుర్గయ్య( 30), కులం ఎస్సీ బుడగ జంగం, వృత్తి భిక్షాటన నివాసం చిర్ల వంచ గ్రామం వేములవాడ మండలం సిరిసిల్ల జిల్లా.

స్వాధీన పరచుకున్న వస్తువులు:

నగదు:7,00,000/-

వాహానాలు: మారుతి స్విఫ్ట్ డిజైర్ TS02FL0625, హ్యుండాయ్ క్రెటా TG23 9853

ఒక మొబైల్ ఫోన్

వీరు ముగ్గురు కలసి సదాశివనగర్ జనగామ జిల్లా కోడకండ్ల పోలీసు స్టేషన్ పరిదిలో నేరాలు చేసినట్లు. పరరారీలో ఉన్న ఇద్దరినీ కూడా త్వరలో పట్టుకుంటామనారు. ప్రజలు మూఢనమ్మకాల మాటలు నమ్మవద్దని ఎవరైనా ఈ విధంగా భయపెడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గాని లేదా డయల్ 100 కి గాని సమాచారం ఇవ్వాలని సుచించారు. జిల్లాలో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యస్పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, సి సి ఎస్ సీఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# బండమీదిపల్లిని బంగారుపల్లిగా మారుస్తా

**- ఓటు వేసి గెలిపించండి ఇంటి మనుషీల పని చేస్తా**

**- మారేపల్లి సురేందర్ రెడ్డి**



మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 విజన్ ఆంధ్ర : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుల్లోని ప్రజలందరికీ ఇంటి మనుషుల పనిచేస్తానని మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. బండమీదిపల్లి వార్డులో సోమవారం కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బండమీదిపల్లి వార్డులో ఉన్న ప్రజలందరూ మంచి మనసు గల వారిని రాజకీయ నాయకుల మనస్తత్వం తెలిసినవారు అని అన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని బండమీదిపల్లి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిగా ఓటు అభ్యర్థిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిపిస్తే బండమీదిపల్లిని బంగారుపల్లిగా మారుస్తామని అన్నారు. సొంత లాభం కోసం వ్యాపారాల కోసం కార్పొరేషన్ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని వ్యక్తిగత లాభార్జన కోసం వ్యాపార కోసం ఉద్దేశం ఉన్నట్లయితే హైదరాబాదులోని రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు పలు రంగాల్లో పెట్టుబడులు పెట్టి లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. పేద ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతోనే కార్పొరేషన్ ఎన్నికల్లో నిలిచినట్లు వెల్లడించారు. సొంత గ్రామం కానప్పటికీ బండమీదిపల్లిలో జరిగిన రుణం తీర్చుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. నీ నేపథ్యంలోని బండమీదిపల్లి కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో దిగాల్సి వచ్చిందని చెప్పారు. బండమీదిపల్లి ఓటర్లు ఆశీర్వదిస్తే కన్నబిడ్డల వారి మంచి చెడ్డలు చూసుకుంటూ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే ఇతర పార్టీల నాయకులు ఓటర్లను తప్పుదారి పట్టించే హామీలు కల్లబొల్లి మాటలు ఇక్కడ పని చేయవన్నారు. సురేందర్ రెడ్డి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారం నిర్వహించారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**రెవెన్యూ (భూసే) శాఖ**

**ఫారం-సి**
**నోటిఫికేషన్**

(చట్టంలోని-11 సెక్షన్ 10ఎ క్రింద మినహాయింపు ఇవ్వబడింది) (రూల్ 6/12 చూడండి)

గెజిట్ నెం. జిహెచ్ఎంసి-05, తేది: 18-01-2026.
నెం. B/845/2025 తేది: 17-01-2026.

తెలంగాణ ప్రభుత్వం/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ) & కమీషనర్, జిహెచ్ఎంసి గారు దిగువ నిర్దిష్టపరచిన షేక్‌పేట గ్రామము, షేక్‌పేట మండలము, హైదరాబాద్ జిల్లాలో ఎస్ఎఫ్‌సిఎల్ జంక్షన్ వద్ద ప్రజా ప్రయోజనం కోసం అనగా మొదటి స్థాయి వన్‌వే ఫ్లైఓవర్ ప్రతిపాదిత నిర్మాణం కొరకు మొత్తం **29 చదరపు గజాల** మొత్తం భూమి అవసరం ఉన్నదని భావించడమైనది.

కావున పై ప్రాజెక్టు కోసం షేక్‌పేట గ్రామము, షేక్‌పేట మం॥, హైదరాబాద్ జిల్లాలో కొంచెం అటు ఇటుగా **29 చదరపు గజాల** భూమి సేకరణ నిమిత్తం ఈ క్రింద చూపిన విధంగా ప్రకటన జారీ చేయడమైనది.

| క్ర. సం. | ఆవరణ నెం. | [illegible] | [illegible] | విస్తీర్ణము చ॥గ॥ లలో | ప్రయోజనం గల వ్యక్తి పేరు | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణాలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | రకము | సంఖ్య | రకము | [illegible] |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 8-2-470 | - | - | 29 | జిహెచ్ఎంసి (స్మశానవాటిక) | - | - | - | - | - | - | - | - |
| | మొత్తం | | | 29 చ॥గ॥లు | | | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పన పారదర్శకత మరియు పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నెం. 21/2017) ద్వారా సవరించబడినది. భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పన పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టం నెం. 30/2013) ప్రకారం దీనితో సంబంధం కలిగిన వ్యక్తులు అందరికీ తెలియజేయుటకు గాను ఈ నోటిఫికేషన్ జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు ప్రత్యేక కలెక్టర్ (భూసే) & కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్ వారి కార్యాలయంలో ఉంచడమైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయం వేళలో తనిఖీ చేసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం/ప్రత్యేక కలెక్టర్ (భూసే) & కమీషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్-కమ్-అప్రోప్రియేటెట్ గవర్నమెంట్, సముచిత ప్రభుత్వం భూ సేకరణ అధికారి అనగా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూ సేకరణ, జిహెచ్ఎంసి, హైదరాబాద్ గారికి మరియు వారి సిబ్బందికి ఇట్టి భూసేకరణ సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశంలో ప్రవేశించి తవ్వకానికి సంబంధించిన సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అధికారం ఇవ్వడమైనది.

సదరు చట్టంలోని 11(4) అనుసరించి కలెక్టర్ గారి అనుమతి లేకుండా షెడ్యూల్ ప్రకటించిన భూములకు సంబంధించి క్రయవిక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 అనుసరించి ప్రతిపాదిత భూ సేకరణపై ఏదైనా అభ్యంతరాలు గాని, ఆక్షేపణలుగాని ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో సంబంధం ఉన్న వ్యక్తులు, పరిహారం నిర్ణయం కోసం జరిగే సంప్రదింపుల వల్ల ప్రభావితులైన వారెవరైనా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి అరవై (60) రోజుల లోపల ప్రత్యేక కలెక్టర్/అధీకృత అధికారి గారికి లిఖితపూర్వకముగా దాఖలు చేసుకోవచ్చు.

సం/-
ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ,
జిహెచ్ఎంసి, హైదరాబాద్

సం/-
ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)
& కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్

DIPR R.O. NO. 1094/LA/PP-Advt/Agency/2025-26

# సంపాదకీయం

## మసిపూసి మారేడుకాయ !

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలి బాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యావసర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరించారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బడ్జెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపులను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం,, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్ధ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి.

## కొత్తగూడెం ఏరియాలో అసిస్టెంట్ చైన్మెన్, సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత పరీక్ష మరియు ప్రాక్టికల్ పరీక్ష



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 03: కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న "04" అసిస్టెంట్ చైన్మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం సర్వే మద్దూర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా (10) పదిమంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడం అయినది అందులో తొమ్మిది (09) మంది సోమవారం నిర్వహించిన ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరైనారు. మరియు "10" సర్వే మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 96 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో 82 మంది వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది. ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఆధ్వర్యంలో ఏరియా సర్వే ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ సహకారంతో జివిటిసి, రుద్రంపూర్ నందు నిర్వహించుకోవడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం వెంకటేశ్వర్లు హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటుచేసిన ఏ, బి మరియు సి సెట్ల వారీగా ఉన్న ఎగ్జామ్ పేపర్ ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. అలాగే ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన సర్వే మజ్దూర్ ఉ ద్యోగులకు కూడా అసిస్టెంట్ చైర్మన్ పోస్టుకు సర్వే మజ్దూర్ గా విధులు సక్రమంగా నిర్వహిస్తూ, సర్వే కొలతలపై తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు తో పాటు ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఏరియా సర్వే ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు, డివైపిఎం జి. హరీష్, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, జి.వి.టి.సి కార్యాలయ అధికారి కే. చంద్రశేఖర్, సర్వే విభాగం అధికారులు సుబ్రహ్మణ్యం, ఓం ప్రకాష్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, జివిటిసి కార్యాలయ సిబ్బంది, రాత పరీక్ష & ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు .

## రామవరం రూపురేఖలు మార్చే సరికొత్త ప్రతిపాదన

### సింగరేణికి "కమ్యూనిటీ కమర్షియల్ & బ్యాంకింగ్ హబ్" విన్నపం

### పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ్ సహాయం రఘురామిరెడ్డి సహకారంతో ముందడుగు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 03: రామవరం ప్రాంతాన్ని ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు ఐ మరియు పి ఆర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ్ సహాయం రఘురామిరెడ్డి సహకారంతో రామవరం అభివృద్ధికి సరికొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చింది. రామవరం కేంద్రంగా సుమారు 20 వేల మంది ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా, స్థానిక యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో "కమ్యూనిటీ కమర్షియల్ & బ్యాంకింగ్ హబ్" నిర్మించాలని 15వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఆకునూరి సుప్రియ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌కు సమగ్ర వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆకునూరి సుప్రియ మాట్లాడుతూ, రామవరంలో సింగరేణి కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ సరైన బ్యాంకింగ్ సదుపాయాలు, క్రమబద్ధీకరించిన మార్కెట్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా సింగరేణి ఖాళీ స్థలాల్లో అత్యాధునిక వాణిజ్య సముదాయం నిర్మించాలని యాజమాన్యాన్ని కోరారు. ప్రతిపాదిత హబ్‌లో పూర్తిస్థాయి బ్యాంకింగ్ సదుపాయం, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, రైతుల కోసం ప్రత్యేక షాపింగ్ జోన్, మహిళా కార్మికుల కోసం ఆధునిక మరుగుదొడ్లు, వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు అమలుతో సింగరేణి సంస్థకు అద్దెల రూపంలో ఆదాయం లభించడమే కాకుండా, భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. అదే సమయంలో వందలాది మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రామవరం మార్కెట్ కమిటీ సహకారంతో ఈ ప్రాజెక్టును పారదర్శకంగా అమలు చేయవచ్చని యాజమాన్యానికి సూచించారు. రామవరం అభివృద్ధి కోసం తీసుకున్న ఈ చొరవ పట్ల స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తే రామవరం ప్రాంతం ఆర్థికంగా సరికొత్త పుంతలు తొక్కనుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.

## దేశంలో ఒక్కొక్కరి తలపై.. రూ.1.34 లక్షల అప్పు!




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): దేశంలోని 147 కోట్ల మంది జనాభాలో ప్రతి ఒక్కరిపై ఈ ఏడాది మార్చి నాటికి రూ. 1.34 లక్షల అప్పుంది. ఇది వ్యక్తులు చేసిన అప్పు కాదు!. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రుణం!!. అయినప్పటికీ.. ఈ సంవత్సరం (2026-27) కూడా భారీ స్థాయిలో అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 14.61 లక్షల కోట్ల అప్పులు చేసిన కేంద్రం.. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ. 17.2 లక్షల కోట్ల రుణాలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రుణానికి 17 శాతం ఎక్కువ కావడం గమనార్హం. 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ. 53.47 లక్షల కోట్లకు బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇందులో మార్కెట్ నుంచి మొత్తం రూ. 17.2 లక్షల కోట్లు సేకరించాల్సి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల వెల్లడించారు. 2025-26 సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం మొత్తం అప్పులు రూ. 1,97, 18,016 కోట్లు కాగా.. మార్చి 2027 నాటికి ఇది 2,14,82,050 కోట్లకు చేరనుంది. ఇక జీడీపీలో రుణ నిష్పత్తిని 55.6 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ నిష్పత్తి 2019లో 50 శాతంలోపే ఉంది. ఇక తాజాబడ్జెట్‌లో జీడీపీలో ద్రవ్యలోటును 4.3 శాతంగా అంచనా వేశారు.

## ఆపదలో అండగా ఆర్థిక సహాయం

కల్లూరు, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) : శాంతినగర్ నందు 19వ వార్డుకు చెందిన తేళ్ళూరి కిరణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రజాసేవకుడు నెంబర్ వెంకట్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కిరణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు.


## శ్రీ శ్రీ శ్రీ జగదాంబ మాత శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవం

- శ్రీ శ్రీ బాల బ్రహ్మచారి జగద్గురు రాంరామ్ మహారాజ్ ఆశీస్సులతో
- వెంకటాపూర్ తండాలో ఘనంగా పూజలు, హోమాలు
- నేనావత్ కిషన్ నాయక్ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ( విజన్ ఆంధ్ర ) : సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్ధ సాధికే శరణ్యేత్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే. లోక కళ్యాణార్థమై సర్వజనులు సుఖసంతోషాలతో పాడిపంటలతో సిరిసంపదలతో జీవించేందుకు ప్రత్యేకంగా పూజలు హోమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 6వ వార్డుకు చెందిన వెంకటాపూర్ తండాలో జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయం 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పూజాకైంకర్యాలలో భాగంగా గణపతి పూజ గౌరీ పూజ నవగ్రహాల పూజ అష్టదిక్పాలకుల పూజ పార్వతీ పరమేశ్వర కళ్యాణం గణపతి దేవి హవనం తదితర పూజలు నిర్వహించారు. ఆలయం అర్చకులు మఠపతి మల్లేశం శిష్య బృందం నేతృత్వం వహించారు. నేనావత్ జమునాబాయి సుగుణ బాయి కిషన్ నాయక్. నేనావత్ అంబికా బాయి రవీందర్ నాయక్. నేనావత్ హారతి బాయి పరశురాం నాయక్. వర్త్య అనూష బాబూలాల్ నాయక్. నేనావత్ దేవకిదేవి నరేందర్ నాయక్. కేతావత్ రాణి రమేష్ నాయక్. నేనావత్ ఝాన్సీ బాయి దేవేందర్ నాయక్. పాల్త్య స్వాతి బాయి గణేష్ నాయక్. నేనావత్ కవిత జగన్నాథ్ నాయక్ యజ్ఞాలలో పుణ్య దంపతులు భాగస్వాములు అయ్యారు.

## విద్యార్థినులకు యోగా వర్క్ షాప్



ఖమ్మం, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్రా): దైనందిన జీవితంలో అడుగడుగునా ఎదురయ్యే శారీరక, మానసిక రుగ్మతలను నుంచి ఉపశమనం పొందడానికి యోగా తోడ్పడుతుందని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి అన్నారు సోమవారం నాడు కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు యోగా ట్రైనర్,థెరపిస్ట్ తాళ్లూరి ప్రసన్న ఆధ్వర్యంలో పీసిఓడి థైరాయిడ్,స్ట్రెస్ మేనేజ్మెంట్, ఫిజికల్ ఫిట్నెస్ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్,ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.జె.అనురాధ,ఐ.క్యూ.ఏ.సి.కోఆర్డినేటర్ డా.ఎం.సునంద అధ్యాపకులు డా.సుజాత , విద్యార్థినులు పాల్గొన్నారు.

## సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు: హరీష్‌రావు




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): ఫోన్ ట్యాపింగ్ విచారణ పూర్తి కాకముందే.. అది అక్రమం అని సజ్జనార్ ప్రకటించడం చట్ట విరుద్ధం అని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సీపీ, సిట్ చీఫ్ అయిన సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసుల పని దర్యాప్తు మాత్రమేనని, తీర్పులు ఇవ్వడం కాదని హరీష్ రావు హితవు పలికారు. ఫోన్ ట్యాపింగ్ అక్రమమా, సక్రమమా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తుందని, ముందే తీర్పు ఇచ్చే అధికారం సిట్ చీఫ్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. సిట్ చీఫ్ హోదాలో ఉన్న సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను కనీసం ప్రతిపక్ష నేతగా కూడా సజ్జనార్ గుర్తించడం లేదన్నారు. సిట్ చీఫ్ రాజకీయ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి పనులు చేయడం మానుకోవాలని సూచించారు..

## నేడు కౌన్సిలర్ అభ్యర్థులకు బి ఫారాలు అందజేత

- పోటీ ఉన్న వార్డులలో అభ్యర్థుల
- బి ఆర్ ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటన
- కాంగ్రెస్ పార్టీ ప్రకటించని అభ్యర్థుల జాబితా

వనపర్తి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల పోరు కొన్ని పార్టీల అభ్యర్థులలో ఆందోళన నెలకొంది బి ఫారం మాకే దక్కుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే అభ్యర్థులు సీటు ఖరారు కావడంతో ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసుకోవడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంతో ఆ పార్టీ అభ్యర్థులు కేటాయించిన వార్డులలో ప్రచారంలో నిమగ్నమై ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో అభ్యర్థులు తమకే బి ఫారం వస్తుందని ఎదురుచూస్తున్నారు. నేడు వనపర్తి డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో అసలైన అభ్యర్థులకు బీఫారాలు అందజేయనున్నారు. కాంగ్రెస్ పార్టీలో సైతం సీటు ఖరారు అయిన అభ్యర్థులు ప్రచారంలో ముమ్మరంగా మునిగి తేలుతున్నారు మంది బార్బలం వెంటపెట్టుకొని ఇల్లులు తిరిగి ప్రచారం మొదలుపెట్టారు. బిజెపి సైతం తమ అభ్యర్థులను ప్రకటించి కౌన్సిలర్ అభ్యర్థులు ప్రచారంలో పాల్గొంటున్నారు. వనపర్తి లో ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలోనే ఎక్కువ శాతం నెలకొంది. బిజెపి సైతం మేము ప్రధాన పోటీలో ఉన్నామని చెప్పుకుంటుంది. చాలాకాలం తర్వాత వనపర్తి మున్సిపల్ చైర్మన్ మహిళలకు దక్కడంతో నాయకులు తమ మహిళా నాయ కురాలని ప్రకటించి పోటీగా ప్రచారం చేస్తున్నారు

## విద్యా నిధి పథకంలో దరఖాస్తులు ఆహ్వానం

సంగారెడ్డి జిల్లా, పిబ్రవరి 2, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా! 2026 సంవత్సరమునకు విదేశాలలో విద్యా అభ్యసించుటకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా దరఖాస్తు పిబ్రవరి 1వ తేది నుండి మార్చి 31 వరకు జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) విద్యార్థిని/ విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రశాంతం - పరిశీలకులు ప్రశాంత్ కుమార్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2(విజన్ ఆంధ్ర): రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఆద్వర్యం లో పూర్తి, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లాలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్/అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్, అదనపు కలెక్టర్ విక్టర్ల పర్యవేక్షణలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించడం జరిగింది. కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు ప్రిసైడింగ్ అధికారులు (ాూలు),సహాయ ప్రిసైడింగ్ అధికారులు (APOలు),పోలింగ్ అధికారులు (ాూాలు)లను ర్యాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 4వ తేదీన నాలుగు మున్సిపాలిటీలలో నిర్వహించబడతాయని, అలాగే పోలింగ్ సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) ప్రక్రియ 10వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

- శిక్షణ & డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు :

బాన్సువాడలి : మున్సిపల్ కార్యాలయం శిక్షణ
డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ా=చీఖ డిగ్రీ కళాశాల దేశాయిపేట.
కామారెడ్డిలి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణ
డిస్ట్రిబ్యూషన్ కేంద్రం AMC గోడౌన్ (ఎస్పీ కార్యాలయం సమీపంలో)
బిచ్కుందలి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణ
డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్
ఎల్లారెడ్డి : ఎంపిడిఓ కార్యాలయం శిక్షణ
డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ఈ ఎన్నికల నిర్వహణకు
POలు : 239
APOలు : 239



OPOలు : 645

మొత్తం 1195 మంది పోలింగ్ సిబ్బంది, అదనంగా 1398 మంది రిజర్వ్ సిబ్బంది లను నియమించినట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రఘునందన్ (CPO), శివకుమార్ (SO), కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎం ఆర్ ఎస్ లో ఆరవ తరగతి ప్రవేశ ప్రకటన..

## గిరిజన విద్యార్థులకు సదా అవకాశం.. సీబీఎస్ఈ విధానంలో బోధన తరగతులు..



కొత్తగూడెం టౌన్ : భద్రాద్రి జిల్లాలోని రామవరం పంజాబ్ గడ్డ ప్రాంతంలో ఉన్న ఏకలవ్య తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయంలో 2026 - 27 సంవత్సరానికి గాను ఆరవ తరగతి విద్యార్థుల కొరకు ,నోటిఫికేషన్ జారీ చేశారు. జనవరి 21 నుండి ఈనెల ఫిబ్రవరి 20 వరకు అప్లికేషన్లు ఆన్లైన్లో టీఎస్ ఈఎంఆర్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్లో స్వీకరించబడును. ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష మార్చి 29 ఆదివారం రోజున విద్యార్థుల కేటాయించిన పరీక్ష కేంద్రాలలో జరుగునని ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయ సంస్థ ప్రిన్సిపల్, ఏ విజయ తెలియజేస్తున్నారు. ప్రస్తుతం 5 వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు అర్హులు. పూర్తి సీబీఎస్సీ విధానంలో బోధన తరగతులు జరుగును. విశాలమైన ఆట స్థలాలు, భోజన ,వసతి, స్కూలు యూనిఫారం, పుస్తకాలు, కాస్మోటిక్స్, లైబ్రరీ సౌకర్యం ఇవన్నీ పూర్తిగా ఉచితం. మరిన్ని వివరాలకు 7730929833 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి మీ అనుమానాలను నివృత్తి పరచుకోవచ్చు. ఈ అమూల్యమైన అవకాశాన్ని గిరిజన విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేస్తున్నారు.

# చిత్తడి నేలలను సంరక్షించాలి

## - జిల్లా అటవీ శాఖ అధికారి జి జ్ఞానేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) : చిత్తడి నేలలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారి జి జ్ఞానేశ్వర్ అన్నారు. 2025 ఫిబ్రవరి 2 సోమవారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కొడంగల్, తాండూర్ వికారాబాద్, పరిగి రేంజ్ లలో వేర్వేరుగా చిత్తడి నేలల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తడినేలలు ఆవరణ వ్యవస్థల్లో అత్యంత ప్రధానమైనవని జి జ్ఞానేశ్వర్ జిల్లా అటవీ శాఖ అధికారి తెలిపారు. చిత్తడి నేలలను సంరక్షించే లక్ష్యంలో ప్రతి పౌరుడూ పాలుపంచుకోవాలని సూచించారు. అందులో భాగంగా క్యాచ్మెంట్ ఏరియాను రక్షించడం, చెరువుల సంరక్షణ, చెరువులు దురాక్రమణకు గురికాకుండా చూడటం చాలా అవసరం అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శ్యామ్, డిప్యూటీ ఆర్ఓ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 81 దరఖాస్తులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2(విజన్ ఆంధ్ర): ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని 25 వ నెంబర్ లో అర్జీదారుల నుండి కలెక్టరేట్ సయాద్ అహ్మద్ మస్రూర్, ఏఓ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై 81 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, ఆర్. స్వప్న, సూపరింటెండెంట్ (సి-సెక్షన్), వి. అనిల్, సూపరింటెండెంట్ (ఎఫ్-సెక్షన్)తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు




శేరిలింగంపల్లి .ఫిబ్రవరి 2: (విజన్ ఆంధ్ర): తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు మియాపూర్ పోలీసులు. మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ న్యూ కాలనీకి చెందిన రాజేష్ కొడుకు సిద్ధార్థ్ (5) ఈరోజు ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తప్పిపోయాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మియాపూర్ పోలీసులు బాలుడిని గుర్తించి రెండు గంటల పాటు శ్రమించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలుడి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేద్దామనుకున్న నేపథ్యంలో పోలీసులే ముందస్తుగా తమ బాబును గుర్తించి వారికి క్షేమంగా అప్పగించడం పై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## వికలాంగుల హక్కులను ఉల్లంగించి, అసమానతలను పెంచే కేంద్ర బడ్జెట్

# జిల్లా కేంద్రాల్లో బడ్జెట్ పత్రాల దగ్ధం



ఖమ్మం, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా ప్రధాన అధ్యక్షులు డోన్ వాన్ నాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దగ్నం చేయడం జరిగింది. వికలాంగుల హక్కులను ఉల్లంఘిస్తుందని, అసమానతను పెంపొందిస్తుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా కమిటీ పేర్కొంటుంది. మూడో సారి కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2026 ' 27 మినహాయింపు పథాన్ని కొనసాగిస్తుందని, ఇది అసమానత మరియు ఉపాంతీకరణను తీవ్రతరం చేసే స్పష్టమైన కార్పొరేట్ అనుకూల మరియు ధనిక అనుకూల పక్షపాతాన్ని ప్రతిబింబిస్తుంది. వికలాంగుల విషయంలో, ఈ బడ్జెట్ నిర్లక్ష్యం కాదు, హక్కులను చురుకుగా తిరస్కరించడాన్ని సూచిస్తుంది. వికలాంగుల హక్కుల చట్టం, 2016 ప్రకారం, భారత రాష్ట్రం చట్టబద్ధంగా సమానత్వం, వివక్షత లేని మరియు వికలాంగుల పూర్తి భాగస్వామ్యాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత ఉంది. ఈ చట్టం సమ్మిళిత విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, సామాజిక భద్రత, అందుబాటులో ఉన్న గృహనిర్మాణం, రవాణా మరియు ప్రజా సేవల హక్కులకు హామీ ఇస్తుంది. అయినప్పటికీ ఈ బడ్జెట్‌లోని నిబంధనలు ఈ చట్టబద్ధమైన హక్కులను వాస్తవికతలోకి అనువదించడంలో ఎటువంటి తీవ్రతను చూపించవు. వికలాంగుల సాధికారత శాఖ కు మొత్తం కేటాయింపులలో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ, ఈ పెరుగుదల ప్రధానంగా ప్రకటించిన రెండు కొత్త పథకాలకు వెళుతుంది. మొత్తం బడ్జెట్ కేటాయింపులలో కేటాయింపులు 0.0286 శాతం మాత్రమే ఉన్నాయి, దివ్యాంగ్జన్ కౌశల్ యోజన అని పిలవబడేది వికలాంగులకు ఉపాధిని కల్పించడంలో విఫలమైన అసమర్థమైన నైపుణ్య శిక్షణ పథకాల యొక్క మరొక పునరావృతం. నిధులు ఎక్కువగా శిక్షణా సంస్థలకు ప్రవహిస్తాయి, అర్థవంతమైన నైపుణ్య అభివృద్ధి లేదా ఉద్యోగ నియామకానికి తక్కువ ఆధారాలు ఉన్నాయి. అదేవిధంగా, దివ్యాంగ్జన్ సహారా యోజన కొత్తగా ఏమీ అందించదు; ఇది ఈ ప్రభుత్వం గతంలో ఉపసంహరించుకున్న సహాయాలు మరియు సహాయక పరికరాల తయారీకి బడ్జెట్ మద్దతు యొక్క పునఃప్యాకేజింగ్. అయితే, ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే వికలాంగుల అమలు చట్టం కోసం పథకానికి మద్దతు తగ్గడం. కీలకమైన కేంద్ర పథకాలు, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయానికి కేటాయింపులలో తీవ్ర తగ్గింపులు వికలాంగులకు మరియు వారి కుటుంబాలకు తీవ్ర పరిణామాలను కలిగిస్తాయి. ఈ కోతలు పాఠశాలలకు అందుబాటులో లేకపోవడం, భరించలేని ఆరోగ్య సంరక్షణ, ఆకలి, అసురక్షిత గృహాలు మరియు జీవనోపాధి అభద్రతకు దారితీస్తాయి. ఆహారం మరియు వ్యవసాయ మద్దతులో కోతలు ముఖ్యంగా గ్రామీణ వికలాంగులను తీవ్రంగా దెబ్బతీశాయి, ఇక్కడ వైకల్యం మరియు పేదరికం చాలా తీవ్రంగా కలుస్తాయి. ముఖ్యంగా, ఇందిరా గాంధీ వికలాంగుల పెన్షన్ పథకంలో ఎటువంటి మెరుగుదల జరగలేదు, ఇది 2012 నుండి నెలకు ₹300 వద్ద స్తంభించిపోయింది. మూలధన వ్యయ కోతలు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, రవాణా మరియు సహాయక సాంకేతిక పరిజ్ఞానాలలో పెట్టుబడులను నిలిపివేసాయి - చట్టం కింద తప్పనిసరి చేయబడిన ప్రాంతాలు. ప్రాప్యత అనేది పొదుపు చర్యలకు నష్టం కలిగించదు. చాలా వైకల్య సంబంధిత పథకాలను అమలు చేయడానికి బాధ్యత వహించే రాష్ట్ర ప్రభుత్వాలు, తగ్గిన కేంద్ర బదిలీలు మరియు బలహీనమైనవసూళ్లు, పెన్షన్లు, పునరావాసం మరియు మద్దతు సేవల ద్వారా ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి చేయబడుతున్నాయి. వికలాంగుల కోసం, ఆర్థిక మంత్రి ప్రయోగించిన "ఆర్థిక క్రమశిక్షణ" అంటే క్షీణిస్తున్న సంక్షేమం, ప్రజా సేవలను బలహీనపరచడం మరియు మనుగడ ఖర్చులు పెరగడం. కార్పొరేషన్లు మరియు సంపన్నులకు పన్ను రాయితీలు ఇవ్వబడుతున్నప్పటికీ, మన హక్కులను అమలు చేయగలిగేలా చేసే ఖర్చులు క్రమపద్ధతిలో తగ్గించబడతాయి. ప్రభుత్వం ప్రగతిశీల పన్నులను అనుసరించడానికి నిరాకరిస్తుంది మరియు వ్యయ కుదింపుపై ఆధారపడుతుంది, ఇది ప్రజా వ్యవస్థలు మరియు సామాజిక భద్రతా చర్యలపై ఎక్కువగా ఆధారపడిన వికలాంగులకు కూడా అసమానంగా హాని కలిగిస్తుంది. వైకల్య హక్కులను ఉల్లంఘించే మరియు అసమానతను పెంచే బడ్జెట్ ఆమోదయోగ్యం కాదు. ఖర్చు కోతలను రద్దు చేయాలని, చట్టం అమలుకు కేటాయింపులను పెంచాలని డిమాండ్ చేస్తుంది.

# 4వ వార్డులో ఎంఐఎం అభ్యర్థి జోరుగా ప్రచారం

- వార్డు అభివృద్ధే లక్ష్యం
- వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం చేపడుతాం
- ఎంఐఎం పార్టీ అధినేత ద్వారా అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం
- పతంగి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- 4వ వార్డు ఎంఐఎం పార్టీ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) : వార్డు అభివృద్ధి కేవలం ఎంఐఎం పార్టీతోనే సాధ్యమని 4వ వార్డు ఎంఐఎం కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ అన్నారు. వార్డును అభివృద్ధి చేసేందుకు ఎంఐఎం పార్టీ అధినేత ద్వారా అధిక నిధులు తెస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. మా అన్నయ్య సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వార్డు అభివృద్ధి కొరకు తన సహాయ సహకారాలు అందిస్తాడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేపడతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వార్డు ఓటర్లు పతంగికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# యూరియా పంపిణీ పకడ్బందీగా చేయాలి జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 02( విజన్ ఆంధ్రా): రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో రబీ ధాన్య సేకరణ, యూరియా పంపిణీ, మునిసిపల్ ఎన్నికలు, జిల్లా అధికారుల హాజరు లపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు, సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు. యూరియా పంపిణీ వంద శాతం యాప్ ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు యూరియా పంపిణీ పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. యూరియా నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత ఉంటే ముందస్తుగానే తెలపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ స్టాఫ్ శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది ఎన్నికల విధుల మినహాయింపుకు అధికారులు సిఫారసు చేస్తే, ప్రత్యామ్నాయ సిబ్బందిని, ఆయా అధికారులే సూచించాలన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో షాపులు కోల్పోయిన వారితో మాట్లాడి, స్థలం గుర్తించి, ఒక స్ట్రీట్ వెండర్ జోన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దానవాయిగూడెం బాలికల సాంఘీక సంక్షేమ హాస్టల్ వరదల్లో దెబ్బతినగా, వసతుల కల్పన కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ప్రతిపాదిత అన్ని పనులు పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఎంబి లో మిగులు పాఠశాలల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు తమ క్షేత్ర పర్యటనలు కొనసాగించాలన్నారు. పాఠశాల, హాస్టళ్ల సందర్శన, భోజన నాణ్యత పరిశీలన, పురోగతి లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పర్యవేక్షణ, ధాన్య కొనుగోలు పర్యవేక్షణ లు చేయాలన్నారు. అధికారుల క్షేత్ర సందర్శనల సమీక్ష చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. సిబ్బంది హాజరు మెరుగవ్వాలన్నారు. అధికారులు సిబ్బంది హాజరుపై సమీక్షించాలన్నారు. అనుమతి లేని గైర్హాజారుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి సరఫరా అయిన హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే పరికరాన్ని కలెక్టర్ ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు. ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందునాయక్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనం: కవిత

## చెడ్డ వాళ్లకి ఓటు వేయాలా..




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు.

చెడ్డ వాళ్లకి ఓటు వేయాలా..

చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు..

రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు.

ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు.

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం..

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు.


కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు..

# డి పి ఆర్ ఓ గౌస్ పాషా ని మర్యాద పూర్వకంగా కలిసిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



ఖమ్మం ఆర్ సి,ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్రా): ఖమ్మం జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) ఎం.ఏ గౌస్ పాషా ని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను సమీకృత కలెక్టరేట్ లోని తన చాంబర్లో కలిసి యూనియన్ ప్రతినిధులు, గౌస్ పాషా ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి సహకరించాలని కోరారు. గౌస్ పాషా ని కలిసిన వారిలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా( డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ(సుమన్ టీవీ), ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్ తదితరులు వున్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కొరకు పత్రాలు సమర్పించాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర ) : మున్సిపాలిటీలో ఓటరు గా నమోదై ఉండి ఎన్నికల విధి కొరకు డ్రాఫ్ట్ చేయబడిన ఉద్యోగి తేదీ 03-02-2026 తేదీ లోపల పోస్టల్ బ్యాలట్ కొరకు క్రింద చూపబడిన పత్రాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫారం -12 లో పోస్టల్ బ్యాలట్ దరఖాస్తు ఫారం. ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాఫీ. ఇ పి ఐ సి కార్డు కాపీ. ప్రభుత్వ ఉద్యోగి ఐ డి కార్డు కాఫీ.. పై నిర్దేశించిన పత్రాలను సంబంధిత మున్సిపల్ కార్యాలయములో పోస్టల్ బ్యాలట్ కొరకు నియమింపబడిన అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఫిబ్రవరి 6,7, 8 తేదీలలో బ్యాలట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ 21వ వార్డ్ అభ్యర్థి పెండల నిర్మలను గెలిపించాలి : పిట్టల నాగరాజు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 2, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు మెదక్ కాంగ్రెస్ పార్టీ 21వ వార్డ్ అభ్యర్థి పెండల నిర్మలకు మద్దతు పలుకుతూ వినాయక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజ్, 21వ వార్డ్ లో ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం చేశారు. వార్డ్ పెద్దలతో కలిసి ఆయన తన పీఎన్ ఆర్ బృందం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజ్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని, అధికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అవుతాయని తెలిపారు. కావున ఈ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# అమ్మఎందుకిలా చేశావు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): ఒంటరితనం రాసిన మరణశాసనం మానసిక కుంగుబాటుతోనే బిడ్డలతో కలిసి తల్లి బలవన్మరణం..

ఆత్మహత్యకు పాల్పడిన తల్లీ కుమారుడు, కుమార్తె.

తెలుగు రాష్ట్రంలో సంచలన సృష్టించిన తల్లి కుమారుడు కూతురు, చర్లపల్లి ఘట్కేసర్ రైల్వే ట్రాక్పై చేతనారెడ్డి విశాల్ రెడ్డి, విజయ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడింది. తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియా ప్రతి ఇంట చర్చ నడుస్తుంది. ఈ ఆత్మహత్య గురించి. తల్లి బిడ్డలు ఆత్మహత్య చేసుకోవడం అందరిని కలిసి వేసింది. అమ్మ రాసిన మరణ శాసనం ఇంకా ఒంటరితనం ప్రధాన కారణం కావచ్చు అని అంచనాకొచ్చిన పోలీసులు. తండ్రి విదేశాల్లో ఉండడంతో అన్ని తానే నడిపించే అమ్మ మాట శిరోధార్యంగా భావించి ఉంటారు. కుటుంబంలో ఆస్తి తగాదాలు విభేదాలు పై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఉద్యోగరీత్యా పిల్లలు భవిష్యత్తు కోసం భార్యాభర్తల మధ్య దూరం ఆమెలో ఒంటరితనాన్ని భావన పెంచింది. 15 రోజులుగా ఒంటరిదాన్ని అనే ఆలోచన మీకు మరింత కొంగ తీసింది. బంధువులు స్నేహితుల దగ్గర ఇదే విషయాన్ని పదేపదే చెప్పుకుంటూ బాధపడదని విజయ రెడ్డి సమీప బంధువులు కన్నీరుగా విలపించారు. తల్లి బిడ్డల ఆత్మహత్య కేసు కు సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించిన మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్



విజన్ ఆంధ్ర(2) హైదరాబాద్: హయత్ నగర్ లోని టీ నగర్ కాలనీ ఎస్వీ హోమ్స్ నివాసితులు, గత కొంతకాలంగా త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈవిషయంపై అపార్ట్మెంట్ వాసులందరూ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడు ని సంప్రదించగా, తాను వెంటనే స్పందించి ఎల్బీ నగర్ డివిజన్ జనరల్ మేనేజర్ మరియు హయత్నగర్ మేనేజర్ తో మాట్లాడుతూ ఈసమస్య ను రెండు మూడు రోజుల్లో పరిష్కరించలని అధికారులకు సూచించారు, మంచినీటి సరఫరా కోసం ఎస్ ఎస్ వి హోమ్ అపార్టుమెంట్ వారు, ఆరు లక్షల 80వేల డిడి వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్ కు నాలుగు నెలల ముందు చెల్లించడం జరిగింది, అయినప్పటికీ మంచినీళ్ళు కొన్ని కూడా రావడంలేక మీటర్ మాత్రం తిరుగుతుంది, ఈవిషయం మధుయాస్కీ దుష్టికి తెచ్చిన పిమ్మట, మధుయాస్కీ అపార్టుమెంట్ను సందర్శించి త్రాగునీరు అందించడం కోసం సహకరిస్తానని, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు, ఈసందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు

# వరంగల్ రేడియో గ్రాఫర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఇనుగాల



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ): ఈరోజు ఉమ్మడి వరంగల్ రేడియో గ్రాఫర్స్ యూనియన్ క్యాలెండర్ స్టిక్కర్ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ రెడ్డి ఆవిష్కరించారు., వెంకట్రామ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రవేట్ ఎంప్లాయిస్ రేడియో గ్రాఫర్ కు ఎలాంటి సమస్య వచ్చిన మీకు వెన్నంటి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరికెల సుమన్ ఉపాధ్యక్షులు కోశాధికారులు మీడియా ఇన్చార్జి , ఎల్తూరి రాజు, వెంకటేష్, సునీల్, పూర్ణచందర్, శివ, కరుణాకర్, రాజు, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలు ఆర్థిక బలోపేతం కావాలి



జూలూరుపాడు ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం గ్రామపంచాయతీలో ఫిబ్రవరి 2 సోమవారం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలు నడుమ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గుండ్లరేవు సర్పంచ్ చంద్రబాబు కార్యక్రమంలో సర్పంచ్ చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క నిరుపేద వలసలు పోవుటకు తావు లేకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఒక మంచి సంక్షేమ పథకం గ్రామీణ ఉపాధి హామీ పథకం దీని ద్వారా ప్రజలు సమయపాలన పాటించి ఆర్థికంగా బలపడాలని సర్పంచ్ చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రబాబు సెక్రటరీ కార్తీక్ ,ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, రవి,యూత్ లీడర్ నాని నాయక్ గుండ్ల రేవు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ వారసత్వ ఆడబిడ్డని నేను

భూపాలపల్లి జిల్లా 02 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): సమ్మక్క పుట్టిన ఊరుగా చరిత్ర ప్రాశస్త్యంలో ఉన్న బయక్కపేట లోనే పూర్వకాలం నుండి గుడి ఉంది. ఇక్కడ చందా వంశస్తులు నిత్య పూజలు నిర్వహిస్తారు. బయ్యక్కపేట పూజారులు చూపుతున్న ఆధారాలను బట్టి పూర్వం బయ్యక్కపేటలోనే సమ్మక్క జాతర నిర్వహించే వారు. ఈ జాతరను చందా వంశస్థులయిన ఆదివాసీలు జరిపేవారు. చందా వంశీయులే ఇక్కడ 'తలపతులు'గా వ్యవహరిస్తారు. అయితే జాతరను జరిపే చందా వంశస్థులు ఈ చుట్టుపక్కల కోయగూడేల్లోనూ ఉన్నారు. బయ్యక్కపటలో కరువు కాటకాల వల్ల జాతరను నిర్వహించే శక్తి సన్నగిల్లడం, దాయాదుల మధ్య వచ్చిన అభిప్రాయ భేదాల వల్ల సమ్మక్క జాతరను బయ్యక్క పేట నుంచి మేడారానికి మార్చారు. సమ్మక్క జాతరను మేడారానికి తరలించే ప్రక్రియలో జరిగిన లిఖిత పూర్వక హామీలు కూడా ఇప్పటికీ చందా వంశీయుల వద్ద ఉన్నాయి అని అన్నారు. ఈ లిఖిత పూర్వక ఒప్పందాల మేరకు చందా వంశీయులు మేడారం జాతర హుండీ ఆదాయంలో వాటా పొందుతున్నారు.అలా సమ్మక్క జాతరను 1942లో మేడారానికి తరలించారు. అప్పటి నుంచి మేడారంలో జాతర మొదలైంది. సమ్మక్క–సారక్క దేవతల మహత్యంతో లక్షలాది మంది తరలివస్తుండడంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ జాతరను నిర్వహించడం మొదలు పెట్టారు. అప్పట్లో దీనిపై కోర్టు కేసుల వరకూ వెళ్లాయి. ఆ తర్వాత దేవాదాయశాఖ పరిధిలోనే జాతర నడుస్తోంది.సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహణ కోసం ప్రభుత్వం రెండేళ్ల కోసారి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఈ సారి జాతరకు రూ.75 కోట్ల నిధులు వెచ్చించారు. కానీ ఆ వనదేవత జన్మస్థలంగా ప్రాశస్త్యం కలిగిన బయ్యక్కపేట పై మాత్రం సర్కార్ సీత కన్నేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల కోట్ల నిధులు, వేలాది మంది ఉద్యోగుల మ్యాన్ పవర్, ప్రభుత్వ యంత్రాంగం అంతా ఇక్కడే తిష్టవేసి మేడారం జాతర జరుపుతున్నప్పటికీ బయ్యక్కపేటలోని సమ్మక్క దేవాలయం అభివృద్ధిపై శ్రద్ధ చూపకపోవడం దారుణమని ఇక్కడి ప్రజలు, పూజారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 250 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం మరియు ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయానికి అనుగుణంగా నిర్మించింది ఈ చరిత్ర రాబోవు 1000 సంవత్సరాల వరకు గుర్తు ఉంటుందని అనేకసార్లు మంత్రి సీతక్క అన్నారు.

# నామినేషన్ కోసం రూ. 8 కోట్ల పన్ను కట్టిన కార్పొరేటర్ అభ్యర్థి!



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 1 (విజన్ ఆంధ్ర ): రాజకీయాల్లోకి రావాలంటే పదవి మీద ఎంత వ్యామోహం ఉండాలో తెలీదు కానీ, నిబంధనల ముందు మాత్రం ఎంతటి వారైనా తలవంచాల్సిందేనని నిజామాబాద్ ఘటన నిరూపించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ రేసులో ఉన్న శమంత నరేందర్ రెడ్డి, తన రాజకీయ భవిష్యత్తు కోసం ఏకంగా రూ. 8,16,65,000 ఆస్తి పన్నును ఏకకాలంలో చెల్లించి అందరినీ విస్మయానికి గురిచేశారు. 2009 నుంచి అంటే దాదాపు 17 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను, ఎన్నికల నోటిఫికేషన్ పుణ్యమా అని మున్సిపల్ ఖజానాకు చేర్చారు.

హైకోర్టు మెట్లెక్కినా తప్పని చెల్లింపు: నగరంలోని ఒక ప్రముఖ హోటల్‌లో డైరెక్టర్‌గా ఉన్న నరేందర్ రెడ్డి భార్యకు కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు నో డ్యూ సర్టిఫికేట్ అనివార్యమైంది. బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని అధికారులు తెగేసి చెప్పడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. అయితే, అర్ధరాత్రి 12 గంటల వరకు సాగిన వాదనల అనంతరం, చట్టం ముందు అందరూ సమానమేనని, బకాయిలు చెల్లించాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో చేసేదేం లేక, తన రాజకీయ లక్ష్యం కోసం ఆరు భారీ డీడీల రూపంలో ఆ మొత్తాన్ని మున్సిపల్ అధికారులకు సమర్పించారు.

మున్సిపల్ ఖజానాకు కాసుల వర్షం

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఒక వ్యక్తి నుంచి ఇంత భారీ మొత్తం పన్ను రూపంలో రావడం ఇదే మొదటిసారి. సాధారణంగా సామాన్యుల దగ్గర వందల రూపాయల పన్ను కోసం కఠినంగా వ్యవహరించే యంత్రాంగం, ఇన్నాళ్లుగా కోట్ల రూపాయల బకాయిని వసూలు చేయలేకపోవడంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా, ఎన్నికలు వస్తేనే బకాయిలు వసూలవుతాయి అనే కొత్త సూత్రాన్ని ఈ ఘటన నిజం చేసింది.

పదవి మిస్ కాకూడదని కోట్ల చెల్లింపు

మేయర్ సీటు మహిళలకు రిజర్వ్ కావడంతో నరేందర్ రెడ్డి కోట్లు కట్టేశారు. రేపు ఎన్నికల్లో ఇంకెంత ఖర్చు చేస్తారు అని సామాన్యులు చర్చించుకుంటున్నారు.

కాంగ్రెస్ మేయర్ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న ఆయనకు ఈ పన్ను చెల్లింపు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందా లేక విమర్శలకు దారితీస్తుందా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా, కార్పొరేషన్ ఖజానా మాత్రం ఒక్క రాత్రిలో కళకళలాడింది. మేయర్ అయితే ఆ దంపతులు అంతకు అంత సంపాదించుకునేందుకు ప్రయత్నించకుండా ఉండరు.

# పోలీసులపై అసభ్య పదజాలం సహించేది లేదు


## ఆర్ పి మీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 02( విజన్ ఆంధ్ర): రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులపై అసభ్యకరమైన, ద్వేష పూరిత పదజాలాన్ని ప్రయోగించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్పీఎం) ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఆధా రంగా కర్తవ్యబద్ధంగా శాంతి– భద్రతలు కాపాడుతున్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విధులు నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారి. గౌస్ ఆలం ను వారి సామాజిక వర్గం పేరుతో కించ పరిచే విధంగా సంభోధించడం తీవ్రమైన తప్పిదమని సయ్యద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. అలాగే ప్రెస్‌మీట్లలో "పోలీసుల లాగుల్లో తొండలు వదులుతాం" వంటి మాటలు ఐపీఎస్ అధికారి సజ్జనార్ ను మరియు, మొత్తం పోలీస్ వ్యవస్థపై అవమానకర ంగా మాట్లాడిన జీవన్ రెడ్డి లు అహంకారపూరితంగా మాట్లాడిన మాటలు రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తున్న వారిపై దాడిగా భావిస్తున్నామని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఇలాంటి వ్యాఖ్యలు పోలీసుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని కూల్చే ప్రమాదం ఉం దన్నారు. అసభ్య భాషను వాడే వారూ ఫఊ భాషను రాజకీయ సంస్కృతిగా మార్చే ప్రయ త్నాలు సమాజానికి హానికరమని, ఇలాంటి సం స్కారహీనతను ప్రోత్సహించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ద్వేషపూరిత వ్యాఖ్యలు (హేట్ స్పీచ్) చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని మళ్లీ ఇలాంటి మాటలు రాకుండా పోలీసులే ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక పోలీస్ వ్యవస్థకు అండగా నిలిచి వారి మనోధైర్యాన్ని బలపరుస్తుందని. రాజ్యాంగ పరీక్షల వేదిక ఇలాంటి హేట్ స్పీచ్ లపై నిత్యం పోరాటం జరుపు తుందని సయ్యద్ సాదిక్ అలీ స్పష్టం చేశారు.

# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి..

## జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం. బ్యూరో ఫిబ్రవరి 2( విజన్ ఆంధ్ర): ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు.

# వార్డు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన గత పాలకులు
- వార్డులో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం చేస్తాం
- అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాం
- 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) : శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి అన్నారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని ఆమె స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల ఐదవ వార్డుకు చెందిన శివారెడ్డి పేటలో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఆమె వేడుకున్నారు. అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించ గెలిపిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఇక్బాల్ మధుకర్ శేఖర్ జహంగీర్ హుస్సేన్ బక్క గణేష్ బక్క శ్రీకాంత్ బక్క మధు, బక్కతేజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరాశ నిస్పృహలకు గురిచేసే బడ్జెట్

## నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించి సంపన్న వర్గాలకుఊతమిచ్చేవిధంగా కేటాయింపులు . ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్ తో మరోసారి తేటతెల్లమైంది .భారతదేశంలో అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య. ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్తావించ లేదు. వాస్తవానికి బిన్నం గా బడ్జెట్లో అంకెల గారడీ తప్ప మరొకటి లేదు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ఊసేలేదుతెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్ష. ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదు అంతిమంగా కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదు

# వికసిత్ భారత్ పేరుతో పేదలకు మొండి చేయి

## మహ్మద్ జావేద్ ఆరోపణ



ఖమ్మం ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ అనే పేరుతో పేదల కు మొండి చేయి చూపి ధనికుల ఆస్తులను రెట్టింపు చేసేలా ఉందని పీసీసీ మెంబర్ మహమ్మద్ జావేద్ విమర్శించారు. బడ్జెట్ ప్రధానంగా మౌలిక సదుపాయాలు రక్షణ మూలధన వ్యయాలపై దృష్టి సారించడంతోపాటు పన్నుల పెంపులు ఉండడంతో దీనివల్ల సామాన్యులకు ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పన్ను భారం పెంచిన మధ్యతరగతి రైతులకు నిరాశే మిగిల్చిందని అన్నారు. రైతు సాయం పీఎం కిసాన్ నిధిని కూడా పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం ఘోర అన్యాయమని ఆయన మండిపడ్డారు.సాగునీటి, రహదారి, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సహకార ఫెడరలిజం స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం రాష్ట్ర అభివృద్ధిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందని హెచ్చరించారు.తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర హక్కుల విషయంలో మౌనంగా ఉన్న బీజేపీ ఎంపీలు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడకపోవడం సిగ్గుచేటని జావీద్ వ్యాఖ్యానించారు.

# ఇంటర్నేషనల్ లిటరేచర్ ఫెస్టివల్ లో ఫిజిక్స్ అరుణ్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 02: శూన్యం, బిగ్ బ్యాంగ్ పుస్తక రచనలతో ఉమ్మడి తెలుగు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ప్రైవేటు టీచింగ్ ఫ్యాకల్టీ, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ రైటర్స్ క్యాపిటల్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనోరమ ఇంటర్నేషనల్ లిటరేచర్ ఫెస్టివల్ 2026లో భాగంగా "ది ఎలిమెంట్ ఆఫ్ ఎర్త్" అనే థీమ్ తో జూమ్ వేదికగా ఆదివారం రాత్రి నిర్వహించిన ఆన్లైన్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఇండియా ప్రతినిధి గా పాల్గొని కవితాగానం చేశారు.ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ "అవని... ప్రేమ కిరణాల కవనమై..!"శీర్షికతో చదివిన కవిత ద్వారా గాంధీజీ, రవీంద్రనాథ్ ఠాగూర్ స్ఫూర్తితో విశ్వమంతా ప్రేమ మయమై, యుద్ధాలు లేని ప్రపంచంలో పర్యావరణహితమై అందరూ సుఖశాంతులతో జీవించాలనీ, ప్లాస్టిక్ వినియోగ రహిత అవనిపై పచ్చని చెట్ల చిరునవ్వుల వెలుగుల మధ్య పుడమిపై పున్నమి వెన్నెల పూయాలనీ, లౌకిక తాత్విక స్ఫూర్తితో వసుదైక కుటుంబమై మనమంతా మెలగాలనీ.. తన అక్షరాలతో ప్రపంచానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ ఇరానీడౌరా కవడియా, సమన్వయకర్తగా డాక్టర్ రామకృష్ణ పెరుగు, ముఖ్యఅతిథిగా డాక్టర్ రామ్మోహన్ రావు,గౌరవ అతిథిగా లక్ష్మీనారాయణ్ కొల్లి, వినోద్ కుత్తుం, మిరప మహేష్, సుధా మురళి, శ్రీ వశిష్ట సోమేపల్లి, మందారపు హైమావతి ప్రతినిధులుగా పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనడం పై వివిధ రంగాల ప్రముఖులు, విద్యార్థులు,మిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు వివిధ సోషల్ మీడియా వేదికగా అరుణ్ కు అభినందనలు తెలిపారు. తనకి ఇంతటి మంచి అవకాశాన్ని కల్పించిన ఫౌండేషన్ కు, డాక్టర్ పెరుగు రామకృష్ణ తదితర సభ్యులందరికీ అరుణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇక సిట్‌దే అసలు సినిమా !

హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతో కాలం నుంచి ప్రచారం జరుగుతున్న ఓ అంకం ముగిసిపోయింది. కేసీఆర్ ను ప్రశ్నించారు. అంటే అందర్నీ ప్రశ్నించినట్లే.ఇప్పుడు సిట్ అధికారుల మీద ఉన్న అతి పెద్ద బాధ్యత చార్జిషీటు ఆధారాలతో సహాదాఖలు చేయడం. ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు కీలకమైన ఆరోపణలు చేస్తున్నారు. అలా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ నేతల్ని ట్రాప్ చేయడమే కాదు.. న్యాయమూర్తులు, వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసి.. ఓ మాఫియాను నడిపారు. పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారన్నది ఆ ఆరోపణలు. వాటిని నిరూపించడమే దర్యాప్తు అధికారుల ముందు ఉన్న అతిపెద్ద సవాల్.

మాఫియా మూలాల్ని బయట పెట్టాల్సిందే!

ఈ కేసు కేవలం రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడానికే పరిమితం కాలేదన్నది పోలీసుల ప్రధాన ఆరోపణ. కేవలం నేతలే కాకుండా, న్యాయమూర్తులు, పారిశ్రామికవేత్తలు, కీలక ప్రభుత్వ అధికారుల వ్యక్తిగత గోప్యతను కూడా ఉల్లంఘించినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారంతో కొందరు ఒక మాఫియా గా ఏర్పడి, వ్యాపారులను భయపెట్టి భారీగా వసూళ్లకు పాల్పడ్డారన్న కోణం ఈ కేసును మరింత తీవ్రతరం చేస్తోంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏ స్థాయిలో వాడుకున్నారో నిరూపించడం



ఇప్పుడు దర్యాప్తు బృందానికి పెద్ద సవాల్‌గా మారింది. సిట్ అధికారులు బీఆర్ఎస్‌కు వచ్చిన ఎలక్టోరల్ బాండ్స్ పై ఆరా తీయడం ఇందులో భాగమే.

సాంకేతిక ఆధారాలే కీలకం

ఈ కేసులో నిందితులు చాలా వరకు డేటాను ధ్వంసం చేయడం పోలీసులకు పెద్ద ఆటంకంగా మారింది. హార్డ్ డిస్క్‌లను మూసీ నదిలో పడేయడం, కంప్యూటర్ ఫైల్స్‌ను డిలీట్ చేయడం వంటి చర్యల ద్వారా ఆధారాలను తుడిచిపెట్టే ప్రయత్నం జరిగింది. అయితే, ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు , రికవరీ చేసిన కొన్ని సాంకేతిక ఆధారాల ద్వారా సిట్ అధికారులు ఈ కుట్రను ఛేదించే పనిలో ఉన్నారు.

కేసీఆర్‌ను ప్రశ్నించిన సమయంలో అడిగిన ప్రశ్నలు, దానికి ఆయన ఇచ్చిన సమాధానాలను ఈ సాంకేతిక సాక్ష్యాలతో సరిపోల్చి చార్జిషీటులో పొందుపరచనున్నారు.

వాంగ్మూలలతో పని జరగదు !

ఎన్నికల సమయంలో నిధులను చేరవేసే వాహనాలను పట్టుకోవడం కోసం కూడా ఈ ట్యాపింగ్ పరికరాలను వాడినట్లు తెలుస్తోంది.

ఇది ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేయడమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ సిట్ అధికారులు చార్జిషీటులో పక్కా సాక్ష్యాధారాలు చూపగలిగితే, అది మాజీ పాలకులకు, బాధ్యులైన పోలీస్ అధికారులకు కోలుకోలేని దెబ్బ అవుతుంది. కేసులో ఎంతటి రాజకీయ ప్రాధాన్యత ఉన్నప్పటికీ, చివరకు న్యాయస్థానంలో నిలబడేది కేవలం సాక్ష్యాలు మాత్రమే. గాలి వార్తలు లేదా కేవలం వాంగ్మూలాల ఆధారంగా కాకుండా, టెలిగ్రాఫ్ యాక్ట్ , ఐటీ చట్టాల ప్రకారం నిబంధనలు ఎలా ఉల్లంఘించారో అధికారులు స్పష్టంగా నిరూపించాల్సి ఉంటుంది. ఎంతో కాలంగా ఊరిస్తున్న ఈ కేసు కొలిక్కి రావాలంటే, సిట్ అధికారులు దాఖలు చేసే చార్జిషీటులో ప్రతి ఆరోపణకు ఒక నిర్దిష్టమైన ప్రూఫ్ ఉండటం అత్యంత ఆవశ్యకం.

## తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా ఎంపికైన ఓరుగంటి వెంకటేశ్వర్లు




హైదరాబాద్ ఫ్రబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రముఖ ఐటీ టెక్నోక్రాట్, సమాజ సేవకుడు, మానవతావాది, రాజకీయాలలో ఎంతో అనుభవం, పేరు ఉన్న ఓరుగంటి వెంకటేశ్వర్లు ను భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) ఎంపిక చెసి ఆయనను, తెలంగాణ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సభ్యుడిగా నియమించింది. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న సంబంధాలను గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఈ పదవిని ఓరుగంటి కి కేటాయించారు. ఈ నియామకం పట్ల ఓరుగంటి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ, పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా తనను నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో బిసివై పార్టీ ని బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ విధానాలను ప్రజలకు వివరిస్తూ, వారిని చైతన్యవంతులను చేస్తూ, బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా ముందడుగు వేస్తానని ఓరుగంటి వెంకటేశ్వర్లు ఈ సంధర్భంగా తెలిపారు.

## దౌల్తబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు ఆకస్మిక పర్యటనలు



జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 2: గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫార్మసీ స్టోర్, ల్యాబ్, ఇంజక్షన్ గదులను పరిశీలించారు. లోపల పరిశుభ్రత పాటించాలని రోగులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ప్రదర్శించారు. కంటి చూపు సమస్య కొరకు పిహెచ్సికి వచ్చిన వృద్ధునితో మాట్లాడుతూ దృష్టి లోపం ఎక్కువగా ఉంటే జిజిఎచ్ కి పంపించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆకుకూరలు బాగా తినాలని, రాగి జావా తాగాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించు కోవాలని రోగులకు సూచించారు. పి హెచ్ ప్రాంగణంలో చెట్లకు నీరుపోసిశుభ్రంచేయించాలని తెలిపారు.శ్రీగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో ఒకే కూర టమాటా పప్పు, హై స్కూల్ లో పప్పుతో పాటు ఆలుగడ్డ టమాటా సరిపడినంత వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట చెయ్యాలి గానీ మీ ఇష్టానుసారంగా వండి పిల్లలకు ఏదో కూరతో తింటారు కదా అని నిర్లక్ష్యం వహిస్తారని ప్రిన్సిపల్ పైన మండి పడ్డారు. విద్యార్థులు హాజరు ప్రకారం కూరలు సరిపడినంతవండనందుకు ప్రిన్సిపల్పైన యాక్షన్తీసు కోవాల్సిందిగా డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సరిపడినంతకూరగాయలు అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కిచెన్ గార్డెన్ పరిశీలిస్తూ కొత్తిమీర, తోటకూర, మెంతికూర ఇలా ప్రతిదీ రోజు కూరల్లో వాడాలని గార్డెన్లో కలుపు తీసి రోజు నీరు పెట్టాలని వంట సిబ్బందినీ ఆదేశించారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్



ఖమ్మం, ఫిబ్రవరి 02( విజన్ ఆంధ్ర): మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో దారుణ ఘటన..

**- మంటగలుస్తున్న మానవ సంబంధాలు !**

**- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన సిఎస్ఐ చర్చ్**

**- తల, మోకాలు కింది భాగం భాగం లేకుండా సంచులో కుక్కి బావిలో పడేసిన వైనం**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2(విజన్ ఆంధ్ర): మానవ సంబంధాలు మంట కలుస్తున్నాయి అనడానికి కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఎస్ఐ గ్రౌండ్లో జరిగిన ఘటన నిదర్శనం సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ మానవ ఘటన మానవ సంబంధాలను ఇస్తుందని నిదర్శనం, ఉదయం 7-30 సమయంలో వేస్ట్ పేపర్ ఏరుకుంటూ వ్యక్తి సిఎస్ఐ గ్రౌండ్ ఆవరణ లో గల బావిలో తల, చాతి, మోకాలి కింది భాగాలు లేకుండా కేవలం నడుము కింది భాగం ఉండడం చూసి భయపడి పరిగెత్తుకుంటూ వస్తున్న గా చర్చికి సంబంధించిన వ్యక్తులు ఏంటని ప్రశ్నించగా తెరుకున్నాక విషయం చెప్పడంతో నిజమా కాదా అని వారు వెళ్లి చూసి ధృవీకరించి తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. కామారెడ్డి పట్టణ సీఐ నరహరి హుటా హుటిన ఘటన స్థలానికి వెళ్లి మృతదేహం భాగాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు సిఐ తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## ప్రజావాణి ద్వారా బాధితులకు భరోసా జిల్లా ఎస్పీ

**పోలీస్ ప్రజావాణిలో 10 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 10 ఫిర్యాదులు రావడంతో వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క సీఐ, ఎస్ఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిస్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం : మంత్రి సీతక్క
## ప్రతిపక్షాలపై నిప్పులు జరిగిన మంత్రి సీతక్క



ములుగు ఫిబ్రవరి 02( విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలోనీ డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతర నిర్వహణలో భాగంగా వారం రోజుల పాటు తాము 24 గంటలూ అక్కడే ఉండి పనిచేశామని, కోట్లాది మంది భక్తులు సుఖశాంతులతో దర్శనం చేసుకున్నారని తెలిపారు. జాతరను సక్సెస్ చేయడంలో సహకరించిన ములుగు జిల్లా మీడియా సోదరులకు, అధికారులు, పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గుడి నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచే ఆదివాసీ విశ్వాసాలకు వ్యతిరేకమని తప్పుడు ప్రచారాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదం, ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు. శుక్రవారం సాయంత్రం విఐపి వాహనాలు భారీగా రావడంతో కొంతసేపు ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని, అది బస్సులు లేకపోవడం వల్ల కాదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని పేర్కొన్నారు. కొంతమంది విఐపిలు వందలాది మందితో, అనేక వాహనాలతో రావడం వల్లే ఇబ్బందులు తలెత్తాయన్నారు. వ్యక్తిగత భూముల్లో జరిగిన చిన్న వ్యాపారాలను కూడా దందాలుగా చిత్రీకరించడం కుట్రపూరితమని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమాలు చేస్తే తామే బాధ్యత వహిస్తామని స్పష్టం చేశారు. జాతరలో ప్రమాదాలు జరుగుతాయని, ప్రాణనష్టం జరుగుతుందని యూట్యూబ్‌లు, టీవీ ఛానళ్లలో చేసిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఈసారి మాస్‌తో పాటు క్లాస్, సూపర్ క్లాస్ భక్తులు కూడా పెద్ద ఎత్తున రావడం కొందరికి జీర్ణించుకోలేక నెగటివ్ నరేటివ్‌ను సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయాలపై మాట్లాడితే మాట్లాడొచ్చుగానీ, దేవతలను, జాతరను కించపరచడం సహించబోమన్నారు. జాతరలో 13 వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు జిల్లా యంత్రాంగం సేవలందించిందని తెలిపారు. తాగునీటి ట్యాంకులు, చలివేంద్రాలు, టాయిలెట్లు, షెడ్లు, తల్లులు,పిల్లల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని వివరించారు. చిన్నచిన్న లోపాలు ఉంటే భవిష్యత్తులో సరిదిద్దుకుంటామని తెలిపారు. సమ్మక్క సారలమ్మలు అన్ని కులాలు, అన్ని మతాలు నమ్మే ప్రకృతి దేవతలని, వారి కీర్తిని తగ్గించే కుట్రలను తక్షణమే మానుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ బాధ్యతని స్పష్టం చేశారు.

## పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులుగా చెటుపెల్లి కృష్ణ



జన్నారం, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులుగా చెటుపెల్లి కృష్ణ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.జన్నారం మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు ఆదివారం రోజున మండల కేంద్రం లోని సమావేశం ఏర్పాటు చేసుకొని పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా చెటుపెల్లి కృష్ణ, గౌరవ అధ్యక్షులుగా ఆడెపు లక్ష్మీనారాయణ, సాం బరి అంజన్న, ఉపాధ్యాక్షులుగా కందుల రమేష్, ప్ర ధాన కార్యదర్శిగా అయ్యోరు శ్రీనివాస్, కోశాధికారి గా చెటుపెల్లి రాజమౌళి, సంయుక్త కార్యదర్శులుగా అయ్యోరు రవీందర్, గోనె సత్యం, ప్రచార కార్యదర్శులుగా ధూస పరుశురాం, బాలిన రాము, ము ఖ్యసలహాదారులుగా నడిమెట్ల రవీందర్, పొత్తు సత్తన్న, పోతు వేణు, బైరి లక్ష్మీనారాయణ, చిప్ప రం జిత్, బొమ్మకంటి నాగభూషన్, మంచాల శ్రీనివాస్, బాలిన మధులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చేటుపెల్లి కృష్ణ మా ట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకు న్నందుకు కులస్తులకు ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి
## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌజింగ్, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 వినతులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్‌గా పరిగణించి పక్షం రోజుల్లోగా తీసుకున్న చర్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌ను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్‌ఓకు అందజేయాలని అధికారులను సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని తెలిపారు. అలాగే హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను పరిశీలించి, అందులో వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. హాస్టల్స్‌లో శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సంబంధిత శాఖల పీఐఓలతో డీఆర్ఓ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## అంతరిక్ష సాగు ప్రాజెక్టుకు ఎంపికైన పులిశశాంక్



ఖమ్మం బ్యూరో , ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): ఖమ్మం జమ్మిబండ నారాయణ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి పులి శశాంక్ ప్రతిష్టాత్మకమైన ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ( కాస్మోస్ కల్టివ్షన్ ప్రాజెక్ట్ ) కు ఎంపికై పాఠశాలకు మరియు మన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు . అంతరిక్షంలో మొక్కల పెంపకం మరియు భవిష్యత్తు వ్యవసాయ విధానాలపై పరిశోధన చేసే ఈ అరుదైన అవకాశం శశాంక్‌కు దక్కడం విశేషం అని అన్నారు . ఈ సందర్భంగా నారాయణ ఖమ్మం పాఠశాలల ఏజీఎం రామ్ కీ శశాంక్‌ను ప్రత్యేకంగా అభినందించారు . ఆయన మాట్లాడుతూ శశాంక్ సాధించిన ఈ విజయం మన పాఠశాల యొక్క విద్యా ప్రమాణాలకు మరియు విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం . కాస్మోస్ కల్టివేషన్ వంటి వినూత్న ప్రాజెక్టులు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతాయి . శశాంక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను అని కొనియాడారు . ఈ విజయం పట్ల నారాయణ ఖమ్మం పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం , తల్లిదండ్రులు మరియు తోటి విద్యార్థులు శశాంక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు .

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానం

జమ్మికుంట, ఫిబ్రవరి 2: జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీవారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ పుష్కరిణిలో శ్రీ వెంకటేశ్వర స్వామి చక్రస్నానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సుదర్శన చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరిణిలో చక్రస్నానం చేయించారు. వేదపండితుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. చక్రస్నానం అనంతరం భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు..

# ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం పంపిణీ

### అర్హులైన మహిళా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ , సిలిండర్లను పంపిణీ చేసిన బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్



జూలూరు పాడు ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న కాకర్ల , సూరారం , గురువాగు తండా , వెంగన్న పాలెం , అన్నారు పాడు , సాయిరాం తండా గ్రామాలకు చెందిన అర్హులైన మహిళలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ , సిలిండర్లను జూలూరుపాడు మండల బీజేపీ అధ్యక్షుడు భూక్యా రమేష్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం , సమాజంలో వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం కట్టెల పొయ్యి నుంచి మహిళలను విముక్తి పరచడం కోసం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉజ్వల యోజన పథకాన్నీ ప్రారంభించడం జరిగిందని మరియు మహిళల అభ్యున్నతి కోసం దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారు అని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షుడు బాలకిషన్,యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు , గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి,కార్యదర్శి బాబూ లాల్, సోషల్ మీడియా కన్వీనర్ చరణ్ పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్‌లదే

## డా: బండి సాయన్న గౌడ్. " గోపా " రాష్ట్ర అధ్యక్షులు

### గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( గోపా )



సిద్దిపేట ఫిబ్రవరి 1 : ఈరోజు సిద్దిపేట జిల్లా పట్టణంలో " గోపా " తరఫున నూతనంగా ఎన్నికైన జిల్లాకు చెందిన గౌడ సర్పంచులు , ఉప సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించి, సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి " గోపా " జిల్లా అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ సభా అధ్యక్షులుగా వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈ కార్యక్రమానికి విచ్చేసిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లను నహఉద్దేశించి ప్రసంగిస్తూ , మనల్ని గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రతిక్షణం వారికి అందుబాటులో ఉంటూ, ఎలాంటి భేద భావాలు చూపించ కుండా మనకు ఓటు వేసిన వారు, వేయని వారే కాకుండా, మనకు పోటీగా నిలిచి ఓడిపోయిన వాళ్ళు కూడా మన వారే అని భావించి, అందర్నీ కలుపుకుని ఉన్న వనరులను అందిపుచ్చుకొని, గ్రామ అభివృద్ధియే, ధ్యేయంగా మంచి సుపరిపాలనను, చేయవలసిన బాధ్యత గుర్తించి మీరు మసులు కొనవలెనని , ఆ గ్రామానికి నీవే రాజువు, నీవే మంత్రివి, నీవే గ్రామానికి మొదటి పోరుడివి కాబట్టి ఎవరికి భయపడాల్సిన పని లేదు. అంతే కాదు ఒక వేళ ఆ గ్రామంలో ఎం ఎల్ ఏ, ఎం పి, కలెక్టర్, ఎం డి ఓ, ఎం ఆర్ ఓ మీటింగ్ పెడితే సభాధ్యక్ష స్థానం కూడా కేవలం ఒక్క సర్పంచ్ ది మాత్రమే అని గుర్తు చేశారు. అలాగే గ్రామాల్లో ఎన్నో కులాలు ఉన్నప్పటికీ అందరిని కలుపుకుని ముందుకు వెళ్లే ఏకైక జాతి మన గౌడ జాతి అని తెలియజేస్తూ, ఆ జాతి రత్నాలైన మీరు గొప్ప పాలనా సామర్థ్యం కలిగి ఉన్న ఉత్తమ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లని ప్రోత్సహిస్తూనే, ప్రజల తీర్పును మనం నిజంగా నిలబెట్టుకుని ముందుకు వెళ్లినచో గ్రామ ప్రజలు మీకు, మీ కుటుంబాన్ని గౌరవించడమే కాకుండా, రాబోయే అన్ని రకాల ఎన్నికల్లో మీ మాట విని మన వారిని ఇంకా, ఇంకా నమ్మి గెలిపిస్తారు. కాబట్టి అందరినీ కలుద్దాం, కలుపుకుని ముందుకు వెళ్దాం, మంచి పాలనను అందించి, అందరి మెప్పు పొందుదామని సూచించారు. ఉపాధ్యక్షులు చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో ఒక సాధారణ గౌడ కుటుంబంలో పుట్టినటువంటి పాపన్న గౌడ్, అన్ని కులాల, వర్గాల వారిని కలుపుకొని రాజ్యమేలునటువంటి గొప్ప కులస్తులము మనము. కానీ అన్ని రకాలుగా ఇవాళ సౌకర్యాలు ఉన్నా చదువుకొని మహోన్నతమైన స్థానంలో ఉన్నా, ఇవ్వాల మనము ఎందుకు ఐక్యం కాలేకపోతున్నము అనేదానికి కారణం ఇగో, ఈవిధంగా ఈగోలతో మనం చాలా నష్టపోతున్నాం. కాబట్టి ఇగో లను పక్కన పెట్టి అందరిని కలుపుకొని పోయినట్లయితే, రాజ్యాధికారం మన చేతులకు వద్దంటే వస్తుందని వివరించడం జరిగింది. అలాగే





మనం పేరు చెప్పేటప్పుడు తప్పకుండా చివర గౌడ్ అని చెప్పడం వలన , ప్రభుత్వ , ప్రవేట్ ఆఫీసులకు వెళ్ళినప్పుడు కేవలం పేరు ఆదారంగా అక్కడ ఉన్న మనవారు అడగకుండానే మన పనులు చేయడం నా అనుభవం లో ఎన్నో సార్లు జరిగాయని ఎన్నో ఉదాహరణలు వివరించారు. కాబట్టి మీరు కూడా మీ పేరు చెప్పేటప్పుడు గౌడ్ అని సంబోధిస్తూ చెప్పండి. అలాగే ఎవరిని శత్రువులుగా చూడకండి, అందరిని కలుపుకుని ముందుకు వెళ్ళండి, రాబోయే కాలంలో బహుజన రాజ్య స్థాపన ధ్యేయంగా ప్రజలు అడుగు వేస్తున్న ఈ సందర్భంలో మనమే ఆ యొక్క సమాజాన్ని ముందుకు తీసుకుపోయే నాయకులుగా మనమే ముందు వరుసలో ఉంటాము. అందులో ఈనాడు గెలిచిన మీ సర్పంచులలో కొంతమంది కావచ్చు. కాబట్టి ఈ నాటి సర్పంచ్ లే, రాబోయే కాలంలో ఎం ఎల్ ఏ లు గానో, ఎం పి లు గానో ఎదగ వచ్చునని వివరించారు. ఇంకా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీలు యల్మకంటి మీరయ్య గౌడ్, కళ్యాణ్ చక్రవర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ క్రిష్ణ గౌడ్, కోశాధికారి నేరేళ్ల క్రిష్ణమూర్తి గౌడ్, రిటైర్డ్ ప్రొఫెసర్ డా: జి పాపయ్య గౌడ్, సి ఐ మల్లేశం గౌడ్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు హాజరు కావడం జరిగినది.

# మున్సిపాలిటీ ఎంపికకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానములో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియో ల మున్సిపాలిటీ ఎంపిక కొరకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పరోక్ష విధానం ద్వారా చేసే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చుకొని ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ లు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఆర్డీఒ పి.డి. ఉమాదేవి, సి.పి. ఒ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా సమస్యల సాధనకు కృషిచేద్దాం

## టి.జి.సి.ఏ. రాష్ట్ర అధ్యక్షులు నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్

### నిర్మల్ తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



నిర్మల్, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోషియేషన్ సభ్యులందరు నిబంధనలనుగుణంగా పనిచేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింగ్ రావు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాళ్ళ శ్రీ నివాస్ లు పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులను నిర్మల్ జిల్లా టి.జి.సి.ఏ. అసోషియేషన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటి గురుకులాల కిరాణం, కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్ మరియు క్యాటరింగ్ సర్వీస్ కాంట్రాక్టర్లందరూ, తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర కమిటి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గత 5 నెలలుగా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. సకాలంలో రాకపోవటంతో వివిధ సప్లయిలందరూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతు అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదుల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోషియేషన్ (టి.జి.సి.ఏ.) నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యులందరు ఐక్యంగా వున్నప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. చివరగా నిర్మల్ జిల్లా తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర నేతలు ప్రకటించి, కొత్తగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. జిల్లా అధ్యక్షులుగా డి. కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఏ. ఈశ్వర్, ఉస్మాన్ ఖాన్, పాపేశ్వర్, రంజిత్, ప్రధాన కార్యదర్శిగా మోతె రాజన్న, గౌరవ సలహాదారులుగా అశోక్, పోతన్న, లింగారెడ్డి, కోశాధికారిగా ఈ.వి. భగీరథ్ లను ఎన్నుకున్నారు.

# కలెక్టర్లు, అధికారులకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం..



నిర్మల్, ఫిబ్రవరి 02,(విజన్ ఆంధ్ర); మున్సిపల్ ఎన్నికల అనంతరం పరోక్ష విధానములో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియోల ఎంపిక కొరకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, అధికారులకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.పరోక్ష విధానం ద్వారా చేసే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ప్రజా ప్రతినిధులు ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చుకొని ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించిన ప్రజా ప్రతినిధులకు, నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ లు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి రాత్రింబగళ్లు పనిచేస్తాం

- ఆపదలో కొండంత అండ డీలర్ పలుగుట్ట నర్సిములు
- ప్రజాభిమానమే నా గెలుపుకు కొలమానం
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పలుగుట్ట సత్యవేణి రవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ( విజన్ ఆంధ్ర ) : మా మామగారు పలు గుట్ట నర్సిములు విశేష రాజకీయ అనుభవంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల ఐదవ వార్డుకు చెందిన కొత్రేపల్లి శివారెడ్డి పెట్ లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. వార్డులోని ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అందరికంటే ముందుగా నిలబడి పరిష్కరించేంతవరకు కృషి చేస్తానని ఆమె అన్నారు. పిలిస్తే పలికే మా మామగారు పలుగుట్ట నర్సిములు అందరి నోళ్ళలో నాలుకలా ఉన్నాడని ఆమె గుర్తు చేశారు. మా మామగారి సహకారంతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మార్గదర్శకత్వంలో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో పుల్లని భీమయ్య గడ్డమీది రాజు మహమ్మద్ ఇస్మాయిల్ చాకలి బందయ్య కురువ జంగయ్య నజీర్ అన్వర్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఇంజనీర్ మేధా దాతృత్వం....

### సన్నిధి ఆశ్రమానికి వాటర్ గీజర్ బహుకరణ
### విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ
### అభినందించిన జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): మహబూబ్ నగర్ లోని భూ లక్ష్మీ కాలనీకి చెందిన ఉపాధ్యాయ దంపతులు కె.అనురాధ , జి. వెంకటేశ్వర్లు ల కుమార్తె సాఫ్ట్వేర్ ఇంజనీర్ జి .మేధా అనాథ విద్యార్థుల పట్ల తన దాతృత్వాని చాటుకుంది. తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా అనాథ విద్యార్థులకు అండగా నిలవాలనే సంకల్పంతో సాఫ్ట్వేర్ ఇంజనీర్ మేధా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో సోమవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండ లో నిర్వహిస్తున్న సన్నిధి ఆశ్రమ విద్యార్థులకు వేడి నీళ్ల తో స్నానం చేసేందుకు వీలుగా 25 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ గీజర్ ను బహుకరించారు. అంతే కాకుండా విద్యార్థులకు అవసరమైన రాత పుస్తకాలు, పెన్నులు, వివిధ రకాల పండ్లు, బిస్కెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనాథ శ్రమానికి భవిష్యత్తులో మరింతగా చేయూతనిస్తామని భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయ దంపతులు అనురాధ , వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ అనాథ విద్యార్థులు ఇష్ట పడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులు వేడి నీళ్ల తో స్నానం చేసేందుకు వాటర్ గీజర్ అందజేసిన సాఫ్ట్వేర్ మేధా , ఉపాధ్యాయ దంపతులు అనురాధ, వెంకటేశ్వర్లు లను జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సన్నిధి విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్నిధి ఆశ్రమం సూపరింటెండెంట్ వెంకటేశ్వరమ్మ, సిబ్బంది యాదమ్మ, అరుణ, శమంత, ప్రమీలమ్మ, లక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వహించారు

## కలెక్టర్ : బి.చంద్రశేఖర్

నల్గొండ బ్యూరో, (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల పిఓ,ఏపీవో ల కు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్,బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ,బ్యాలెట్ పేపర్ ఎకౌంటు ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సుల ను తెరవడం,తర్వాత ఉదయం 7గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పి ఓ, ఏ పి ఓ లకు వివరించారు.పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లను గుంపులు గుంపులుగా అనుమతించకుండా క్యూ పద్ధతిలో వరుస క్రమంలో వచ్చే విధంగా పంపించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్లోడ్ చేయాలని,పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్,మొబైల్,ఇంకు ప్యాడ్ వంటివి అనుమతించవద్దని, మీడియా ప్రతినిధులకు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని,పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్,వీల్ చైర్, అంగన్వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల జిల్లా పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,డిఈఓ బిక్షపతి,ట్రైనింగ్ నోడల్ అధికారి,చేనేత,జౌళి శాఖ



సహాయ సంచాలకులు ద్వారాక్, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# బగ్గుమన్న జటప్రోలు గ్రామసభ

**జటప్రోలు గ్రామసభలో వర్గాలకు వాగ్వాదం**
**మహిళా సంఘం భవన స్థల విషయంలో గొడవపడిన గ్రామానికి చెందిన ఇరువర్గాల గ్రామస్తులు**
**అధికారులు ఉన్నారన్న సంగతిని మరిచిన ,ఇరువర్గాల ప్రజల మాటల గొడవలు**
**గ్రామ సభలో గొడవ పెద్దది అవుతుండడంతో సమాచారం తెలుసుకొని ఇరు వర్గాలను సభ నుండి చెదరగొట్టిన పెంట్లవెల్లి పోలీసులు**





కొల్లాపూర్ ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్లతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి గ్రామ సభలో కొన్ని ముఖ్య అంశాలను తీర్మానం ప్రవేశపెట్టడం కోసం సభ ముందు గ్రామస్తులకు చదివి వినిపించారు. సభ సజావుగా నడుస్తున్న సందర్భంలో, గ్రామస్తులు గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి ఒక్కొక్కటిగా తీసుకెళ్లారు. అంతలోనే జటప్రోలు గ్రామంలో నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని ఎందుకు ఆపుతున్నారని గ్రామానికి చెందిన ఒక పెద్ద మనిషి మరొక పెద్ద మనిషితో వాగ్వాదానికి దిగాడు. ఆ వాగ్వాదం కాస్త పెద్దదిగా మారి మహిళా సంఘం భవన స్థల విషయం వరకు చేరింది. చర్చి వద్ద ఉన్న స్థలంలో మహిళా సంఘం భవనాన్ని నిర్మించాలని ఒక వర్గం వ్యక్తులు , హైస్కూల్ కాంపౌండ్ పక్కన ఉన్న హెల్త్ సెంటర్ స్థలంలో నిర్మించాలని మరొక వర్గం వ్యక్తులు ప్రతిపాదనను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ఇరువర్గాల వాదనలతో గొడవ కాస్త పెద్దదిగా మారింది. ఇందులో పంచాయతీ కార్యదర్శి ఒక భవన నిర్మాణం తీర్మానం చేయాలంటే సర్పంచ్ తో సహా ఆరు మంది వార్డ్ మెంబర్ల సంతకాలు తప్పనిసరి కావాలని సభ ముందు గ్రామస్తులకు తెలిపింది. అక్కడ ఉన్న ఒక వర్గం వ్యక్తులు అధిక సంఖ్యలో తామే గ్రామ సభకు హాజరయ్యామని తీర్మానం లేదు కావలిస్తే మేమందరం సంతకాలు చేసి ఇస్తాం చర్చి స్థలంలో మహిళా సంఘం భవనాన్ని నిర్మాణం చేయాలని పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడారు.

రూల్స్ కు అగైనెస్ట్ గా అలా చేయడం కుదరదని గ్రామస్తులకు పంచాయతీ కార్యదర్శి తెలిపింది ఆయన వాళ్లు సంతకాల సేకరించి పంచాయతీ సెక్రెటరీ ఇచ్చారు. ఇలా మాటలతో జరుగుతున్న గొడవ, సర్పంచ్ , వార్డు మెంబర్ల వరకు చేరింది. ఒకేసారి 2వ వార్డు మెంబర్, గ్రామ సర్పంచ్ లు చిన్నపాటి మాటలతో చర్చ జరుగుతుంది, సర్పంచ్ కుమారుడు 2వ వార్డ్ మెంబర్ పైకి పోలీసులు ఉన్నారన్న సంగతిని మరిచి వాళ్ళ సమక్షంలోనే రెండో వార్డ్ నెంబర్ పైకి దాడి చేయడానికి ప్రయత్నించాడు. అక్కడ ఉన్న పోలీస్ లు ఇరువర్గాల వాళ్లను చెదరగొట్టి గ్రామసభ నుండి పంపించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు అధికారులు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు అంగన్వాడి ఆశా ఉద్యోగులు , రైతులు,గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ ఎలిమెంట్స్ జగన్ రాజకీయ పార్టీని ఎక్కువ కాలం నడపలేరు

**శాసనమండలి సభ్యుడు సి.రామచంద్రయ్య**



కడప, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశంలో అత్యంత సీనియర్ రాజకీయ నాయకులైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబు సభ్యతా సంస్కారాలు మరిచి బూతులు తిట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఎలక్ట్రానిక్ కెమెరాల సాక్షిగా అంబటి రాంబాబు తిట్టిన బూతులు రికార్డు అయ్యాయి. కొన్ని ఛానెల్స్ వాటిని ప్రసారం చేసినప్పుడు సభ్యసమాజం నిర్ఘాంత పోయింది. ఆవేశంలో నోరు జారానని అంబటి రాంబాబు చెప్పినా కొంతవరకు అర్థం ఉండేది. కానీ, చేసిన తప్పును సమర్థించుకునేవిధంగా అంబటి రాంబాబు మాట్లాడడం అతని మనస్థత్వాన్ని తెలియజేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు గత కొంతకాలంగా అడ్డూ అదుపు లేని విధంగా మాట్లాడుతున్నారు. తమకు చట్టం, రాజ్యాంగం వర్తించదనే విధంగా నోరు పారేసుకుంటూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు. తద్వారా రాష్ట్రానికి పెరుగుతున్న ప్రతిష్టను దెబ్బతీసి పెట్టుబడులు రాకుండా చూడాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. తన నాయకులు మాట్లాడుతున్న అసభ్య పదజాలాన్ని, రాజకీయ ప్రత్యర్థులను అడ్డంగా నరుకుతామంటూ చేస్తున్న సవాళ్లను ప్రోత్సహించే విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవర్తించడం అత్యంత దారుణం అని గూండాలు, రౌడీలు, సంఘవిద్రోహక శక్తులతో ఓ రాజకీయ పార్టీని ఎక్కువ కాలం నడపడం ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదన్నారు ఆ విషయాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించడం మంచిదని లేకుంటే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన తీవ్రంగా విమర్శించారు

## భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర): భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతికి సంబంధించిన ఫైళ్ళు, రిజిస్టర్లు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి సేవలు ప్రజలకు మరింత సులభంగా, ఉపయోగకరంగా ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, ఏవో వెంకట్ రావు, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల భద్రతా చర్యలపై సమీక్ష

**జిల్లా ఎస్పీ డి.జానకి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ , దేవరకద్ర మునిసిపాలిటీల ఎన్నికల నేపథ్యంలో, జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యలపై దృష్టి సారించింది. భద్రతా చర్యల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఎస్పీ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ డి. జానకి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, సాధారణ మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టాలని, పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది కేటాయింపు, గస్తీ, చెక్‌పోస్టులు, సీసీటీవీ పర్యవేక్షణ తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలు, క్విక్ రెస్పాన్స్ టీములు సిద్ధంగా ఉంచాలని, అసాంఘిక శక్తులపై నిఘా పెంచాలని సూచించారు. మద్యం, నగదు, ప్రలోభాల పంపిణీపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా పనిచేయాలని, ప్రజలలో భద్రతాభావన కలిగేలా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చీదీ రత్నం, ఙూా వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెల్ ఙూా గిరి బాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, భూత్పూర్ CI రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజ మరియు సంబంధిత SI లు పాల్గొన్నారు.

## కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన

**రామన్నపేటలోనాలుగు కోర్టుల భవన సముదాయానికి శంకుస్థాపన**
**ప్రజలకు అందుబాటులో న్యాయాన్ని తీసుకొచ్చే కృషి...**
**గౌరవ జస్టిస్ పి.శ్యామ్ కోసి, కే. శరత్ లు శంకుస్థాపనలు చేశారు.**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): ఆదివారం రామన్నపేటలో నాలుగు కోర్టు ల భవన సముదాయానికి శంకుస్థాపన కార్యక్రమం జస్టిస్ పి శ్యామ్ కోసి కే శరత్ శంకుస్థాపన లో బాగంగా భూమి పూజ చేశారు. ప్రజలకు అందుబాటులో న్యాయాన్ని తీసుకొచ్చే కృషి చేస్తున్నామని ఆ విధంగా ఒక్కొక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు. జస్టిస్ కూనూరు లక్ష్మణ్ మాట్లాడుతూ రామన్నపేటలో భవన సముదాయం త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. నిర్మాణంలో అనేక ఆటంకాలు ఉంటాయనించి వాటన్నిటినీ అధిగమించి పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి విజయసేన్ రెడ్డి, జస్టిస్ సృజన, కళాసికం, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంశ్ యాదవ్, సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ ఎస్.శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాదులు యపల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, కంపాటి యాదగిరి ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మోగులయ్య, జినుకల ప్రభాకర్, హనుమంతు గౌడ్,రామ దాసు, ప్యానల్ లాయర్ మామిడి వెంకటరెడ్డి, ఏజిపి సుక్క శ్రవణ్ కుమార్, బి.అశోక్ కుమార్, జగతయ్య, డేవిడ్, బాలరాజు, దినేష్, శ్రీశైలం, స్వామి, రమేష్, అజీజ్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.


## సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్యాలను సాధించాలి -జిల్లా కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సంపూర్ణత అభియాన్ 2.0 నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి నీతి అయోగ్ లో భాగంగా సంపూర్ణత అభియాన్ 2.0 క్రింద ఆకాంక్షిత బ్లాక్, జిల్లా కార్యక్రమాలలో నిర్దేశించిన లక్ష్యాల సాధనపై జిల్లా, మండల స్థాయి శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, పంచాయతీ కార్యదర్శులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్, ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో భాగంగా జనవరి 28వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు నిర్దేశిత లక్ష్యాల సాధనపై సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఆకాంక్షిత తిర్యాణి బ్లాక్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 6 నెలల నుండి 6 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు అదనపు పౌష్టికాహారం అందించాలని, అంగన్వాడీలలోని పిల్లల ఎత్తు, బరువు, కొలతలు క్రమం తప్పకుండా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని, త్రాగునీటి సదుపాయం ఉండాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలలోహొహొబాలికలకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పశువులకు పాదం, నోటి వ్యాధులపై టీకాలు వేయాలని తెలిపారు. ఆకాంక్షిత్ జిల్లా కార్యక్రమంలో భాగంగా పుట్టిన శిశువుల బరువులు నమోదు చేయాలని, క్షయ వ్యాధి, రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందించాలని, బాలింతలు, గర్భిణులకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి పోషకాహారం అందించాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల సర్పంచ్ లను కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలని తెలిపారు. సంపూర్ణత అభియాన్ 1.0 లో సాధించిన అవార్డుల స్ఫూర్తితో ఈసారి మరింత విశ్వాసంతో జాతీయ అవార్డుల సాధనకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం సంపూర్ణత అభియాన్ 2.0 లోని అంశాలపై అందించే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారుల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత**




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు పోలింగ్ అధికారుల మొదటి రాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది 20 శాతం అదనపు సిబ్బందితో కలిపి 153 మంది పోలింగ్ అధికారులు, 146 మంది సహాయ పోలింగ్ అధికారులు, 285 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ విధుల నిర్వహణ కొరకు మొదటి రాండమైజేషన్ చేపట్టడం జరిగిందని, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, తిరుపతి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 విజన్ ఆంధ్ర : దేవరకద్ర మున్సిపాలిటీలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి సోమవారం సందర్శించారు. దేవరకద్ర పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,



బాలుసుపల్లి లోనిమండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులతో ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## 21 మంది సర్పంచులు వున్న మెజారిటీ ఫోరం మాదే

**సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుదిరే వెంకన్న**




జన్నారం, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : 21 మంది సర్పంచులు వున్న మెజారిటీ ఫోరం మాదేనని జ న్నారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కు దిరే వెంకన్న అన్నారు. సోమవారం రోజున మండ ల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్నారం మండలంలో వున్న 29 గ్రామపంచాయతీల సర్పంచులకు గాను 21 మంది సర్పంచులు త మ ఫోరంలో ఉన్నారని అన్నారు. ఒక పార్టీకి చెం దిన కేవలం ఎనిమిది మంది సర్పంచులు పెట్టుకొని ఒక సర్పంచ్ ఫోరంను ఏర్పాటు చేసుకుని పత్రిక ప్రకటనలు ఇవ్వడం సరికాదన్నారు. టిఆర్ఎస్ హ యంలోనే గ్రామపంచాయతీలకు సంబంధించి అ న్ని బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కా ర్యదర్శి దినేష్ పవర్, మాజీ సర్పంచ్ లు నందు నా యక్, కుర్రపోషం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరికల జోరు..



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ): పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరికల జోరు కొనసాగుతోంది. సోమవారం పరకాల మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టాటా మాజిక్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ బొచ్చు వరప్రసాద్, బూత్ ఇంచార్జ్ బొచ్చు సుభాష్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పరకాల మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిపెల్లి వాసుదేవ రెడ్డి గారి సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీనే సరైన వేదిక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ విడుదల సోమవారం చేశారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ సీనియర్ నాయకులతో కూడిన కమిటీ తొలి జాబితాను ప్రకటించింది. కమిటీ ఆధ్వర్యంలో పలు సార్లు సమావేశాలు నిర్వహించి తొలి జాబితాను విడుదల చేయడం జరిగిందని సంజీవ్ కుమార్ ముదిరాజ్ తెలిపారు. జిల్లా ఇన్చార్జీ మంత్రి దామోదరం రాజనర్సింహ ఆమోదం మేరకు తొలిజాబితాను ప్రకటించడం జరిగిందని చెప్పారు. సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించడం జరిగిందని వెల్లడించారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఇంచార్జ్ తహసీల్దార్ రామ్మోహన్



జన్నారం, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని జన్నారం మండల ఇంచార్జ్ తహసీల్దార్ రా మ్మోహన్ అన్నారు. మండలంలోని ప్రజల సమస్య లను పరిష్కరించడానికి ఎంపిడిఓ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మం డలంలో భూసమస్యలు, ఇతర సమస్యలు ఉన్న పలువురు ప్రజలు ఇంచార్జ్ తహసీల్దార్ రామ్మోహ న్ కు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా త హసీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజల భూ సమ స్యలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించ డానికి ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఇక్కడ పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి పరిష్కారం కానీ సమస్యలను పై అధి కారుల దృష్టికి తీసుకవెళ్తామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ యన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) : పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5ూ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్దతిలో అమర్చుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై శ్రీనివాస్, టీజీఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లతో వీడియో కాల్ ఫ్రెండ్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02, (విజన్ ఆంధ్ర) :మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సోమవారం జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నిర్వహణపై అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. ఎక్స్ అఫిషియో సభ్యుల మున్సిపాలిటీ ఎంపిక కోసం తక్షణమే నోటీసులు జారీ చేసి, వారి నుంచి ఆప్షన్లను స్వీకరించాలని ఆదేశించారు. పరోక్ష పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ చట్టం సెక్షన్ 5, 20 ప్రకారం ప్రజాప్రతినిధులు ఎన్నికైన 30 రోజుల్లోపు తమ ఆప్షన్‌ను తెలియజేయాలని, ఒకవేళ ఇప్పటివరకు ఆ సమాచారం ఇవ్వని పక్షంలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన 30 రోజుల్లోపు సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీల మధ్య ప్రజా ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, వారి ప్రాతినిధ్యాన్ని ఖరారు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సాధారణ ఎన్నికల పరిశీలకులు డి.హనుమంత్ నాయక్, అడిషనల్ కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్ ఆర్డీఒ స్రవంతి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలి : జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల పిఓ, ఏపీవోలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ ,బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం, తర్వాత ఉదయం 7గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పి ఓ ఏ పి ఓ లకు వివరించారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లను గుంపులు గుంపులుగా అనుమతించకుండా క్యూ పద్ధతిలో వరుస క్రమంలో వచ్చే విధంగా పంపించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్‌లో అప్లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రం లోకి వాటర్ బాటిళు , బ్యాగ్, మొబైల్, ఇంకు ప్యాడ్ వంటివి అనుమతించవద్దని, మీడియా ప్రతినిధులకు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ , గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఈఓ బిక్షపతి ,ట్రైనింగ్ నోడల్ అధికారి,చేనేత ,జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారాక్, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానంపై శిక్షణ



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): నారాయణపేట కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి (Elport) విధానాలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని APEDA (Agricultural Ê Processed Food Products Elport Development Authority) సంస్థ ప్రతినిధుల ద్వారా నిర్వహించారు. ఈ శిక్షణలో ఏ పీ ఈ డీ ఏ అసిస్టెంట్ మేనేజర్ సుకేష్ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానం, APEDA లైసెన్సింగ్, ఐ ఈ సి సర్టిఫికెట్ పొందే విధానం, ఆర్ సి ఎం సీ నమోదు ప్రక్రియ వంటి అంశాలను విపులంగా వివరించారు. అదనంగా బయ్యర్ సెల్లార్ మీటింగ్, ఫారిన్ ట్రేడ్ ఫేర్ నిర్వహిస్తామని, వీటిలో పాల్గొనేవారికి ప్రయాణ ఖర్చులపై 50% రాయితీ అందిస్తామని తెలిపారు. అలాగే, ఎగుమతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సాధారణంగా 40%, ప్రభుత్వ సంస్థలకు 90% వరకు రాయితీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ కూడా ఏ పీ ఈ డీ ఏ ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ గారు మాట్లాడుతూ యువకులు, ఎఫ్ పీ వో సంఘాలు, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు చేపట్టి మన రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా పాల్గొని ఉద్యానవన పంటల ఎగుమతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బియ్యం, మామిడి వంటి పంటలకు అమెరికా (US), యూరోపియన్ యూనియన్ (EU), ఆసియన్ దేశాల్లో అధిక డిమాండ్ ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, రైతు సోదరులు, ఎఫ్ పీ వో ల ప్రతినిధులు/సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎగుమతి అవకాశాలపై విలువైన సమాచారాన్ని పొందారు.

# ఒకటవ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- శాసనసభాపతి సహకారంతో వార్డు అభివృద్ధి చేస్తాం
- వార్డులో మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేస్తాం
- అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాం
- ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల అనంత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ( విజన్ ఆంధ్ర ) : శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల అనంత్ రెడ్డి అన్నారు. వార్డులో మౌలిక వసతులు కల్పించేందుకు రాత్రింబగళ్లు పనిచేస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోగల ఒకటవ వార్డుకు చెందిన కొత్తగాడి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటరు దేవుళ్లను కోరారు. ప్రణాళిక బద్ధంగా వార్డును అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళ్తానని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డు కుటుంబ సభ్యులలో నన్ను ఒకరిగా భావించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సిద్ధం

- బిజెపి అభ్యర్థులకు బీ-ఫామ్ అందజేత
- ప్రజల సేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో ఉన్నాం : వడ్డెపల్లి రాజేశ్వర్ రావు



చేవెళ్ల,ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల,మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల సేవే లక్ష్యంగా బిజెపి పార్టీ ఎన్నికల బరిలో ముందుకు వెళ్తోందని పార్టీ ఇన్‌చార్జ్ వడ్డెపల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో బిజెపి తరఫున దాఖలైన అన్ని నామినేషన్ దరఖాస్తులు పూర్తిగా ఆమోదం పొందినట్లు సోమవారం ఆయన వెల్లడించారు. ఇదే సందర్భంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన బీ-ఫామ్‌ను పార్టీ ఇన్‌చార్జ్ వడ్డెపల్లి రాజేశ్వర్ రావు అధికారికంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే విధంగా పార్టీ కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తారని స్పష్టం చేశారు. అనంతరం వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులు ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి లభిస్తున్న స్పందన పార్టీకి అనుకూలంగా ఉందని నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ పీఠం బిజెపికి దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్గారి రమణ రెడ్డి, పాండురంగ రెడ్డి, అంజనేయులు, డా. మల్గారి వైభవ్ రెడ్డి, గోటూరి జయశంకర్ గౌడ్, శర్వలింగం, బొబ్బిలి కుమార్, చాకలి జంగయ్య, కార్యకర్తలు పలు వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సస్పెండ్

- ఎటువంటి సమాచారం లేకుండా విధుకు గైర్హాజరు
- ప్రిన్సిపల్ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి. వినోద పై వచ్చిన సమాచారంపై జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా కళాశాలను సందర్శించిన సమయంలో ప్రిన్సిపాల్ విధులకు గైర్హాజరు కావడం, ప్రిన్సిపల్ కార్యాలయ గదికి తాళం వేసి ఉందని, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులతో విచారణ జరిపినప్పుడు, ప్రిన్సిపాల్ ఈ నెల 29వ తేదీ నుండి తన చట్టబద్ధమైన విధులకు హాజరు కాలేదని, ఆసిఫాబాద్‌లో లేరని తెలిసిందని. ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లేందుకు ప్రిన్సిపల్ ఎలాంటి ముందస్తు అనుమతి పొందలేదని తెలిపారు. డిసెంబర్-2025లో విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇప్పటి వరకు విద్యా తరగతులు ప్రారంభించలేదని విద్యార్థులు, అధ్యాపకులచే నిర్ధారించబడిందని, విద్యార్థులు అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఉంటున్నారని, వారికి నాణ్యత లేని ఆహారం అందించబడుతుందని గమనించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులతో శుభ్రపరిచే పనులు, ప్రిన్సిపాల్ వ్యక్తిగత పనులు, వీధి కుక్కలు, పిల్లులకు ఆహారం పెట్టడం, వాటి పోషణ వంటి అంశాలపై ఒత్తిడి తెస్తున్నారని విద్యార్థులు ఫిర్యాదు చేశారని తెలిపారు. విద్యార్థినుల వసతి గృహంలో సి.సి. కెమెరా అమర్చడం జరిగిందని, విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కారణంగా ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయడం జరిగిందని, క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు/క్రిమినల్ అభియోగాలకు సంబంధించిన అన్ని చర్యలను ముగించే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో ప్రిన్సిపల్ బి.వినోద జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉండాలని, ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయం నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు.

# సర్పంచ్ ఎన్నిక కోసం కన్నకూతురు బలి

## ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు

నిజామాబాద్,ఫిబ్రవరి2 : పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్‌పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణెళిష్ షిండేను అరెస్ట్ చేశారు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు.

# అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి




నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్స్ ముద్రణపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజ్, శ్రీకాంత్, ఎన్నికల నోడల్ అధికారులు, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుని పిల్లల చదువుల కోసం తోటి గల్ఫ్ కార్మికుల ఆర్థిక సహాయం



జన్నారం, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గల్ఫ్ కార్మికుని పిల్లల చదు వు కోసం సోమవారం తోటి గల్ఫ్ కార్మికులు 22 వేల మూడు వందల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకున్నారు. జన్నారం మం డలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పాలగాని చిన్న భూమయ్య తన 9 సంవత్సరాల దివ్యాంగు డైన కుమారుని బారం మోయలేక, పెరిగిన అప్పు లు తీర్చలేక మనస్తాపం చెంది ఇటీవల కుమారుని గొంతు కోసి హత్యచేసి తాను గొంతు కోసుకుని ఆ త్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. భూమ య్యకు భార్య ఇద్దరు ఆడపిల్లలు వుండి ఆ కుటుం బం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలు సుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ సభ్యుల సహకారంతో అడపిల్లల చదువుల కోసం 22 వేల మూడు వందల రూపా యల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అం దించి మానవత్వం చాటారు. ఈ సందర్భంగా తె లంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సభ్యులందరిని సంస్థ వ్యవస్థాపకులు కల్లెడ భూ మయ్య, మదాసు రవి, రాష్ట్ర కన్వీనర్ సంద సుద ర్శన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య లక్ష్మణ్, మండల కోశాధికారి సంతపూరి రమేష్ జనరల్ బాడీ సభ్యు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అ ధ్యక్షులు లింగాల వెంకటేష్, కార్యదర్శి పుణ్ణం శ్రీని వాస్,వేముల సత్తయ్య, సంకరి రాజన్న తదిత రులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్కు 232 మంది గైర్హాజరు

## జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాధవ్ గణేశ్ కుమార్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 2, (విజన్ ఆంధ్ర) : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లు కలిపి మొత్తం జనరల్ విభాగంలో 1,888 మంది విద్యార్థులకు గాను 1,745 మంది హాజరై 143 మంది గైర్హాజర య్యారని జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాధవ్ గణేశ్ కుమార్ తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 1,189 మంది విద్యార్థులకు గాను 1,100మంది విద్యార్థులు హాజరై 89 మంది గైర్హాజరయ్యారన్నారు. జనరల్, ఒకేషనల్ కలిపి 3,077 మంది విద్యార్థులకు గాను 2,845మంది హాజరై 232 మంది గైర్హాజరయ్య రన్నారు అని ఆయన తెలిపారు.

# మైనారిటీ యువతకు ఉపాధి శిక్షణ

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 02, (విజన్ ఆంధ్ర) :నిరుద్యోగ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఆదిలాబాద్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం హమీద్‌పురాలోని ఉర్దూ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ వంటి కోర్సుల్లో మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని 'జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్' కోర్సును ప్రవేశపెట్టామని, దీని ద్వారా ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా మహిళల కోసం స్వయం ఉపాధిని ఇచ్చే 'టైలరింగ్' శిక్షణ కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, ప్రాక్టికల్ అంశాలపై దృష్టి సారించాలని కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లతో పాటు ఉపాధి మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కలిమ్, ఫాకల్టీలు, శిక్షణార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శేరిలింగంపల్లి. ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పదవ తరగతి వరకు ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ వృత్తులు,హోదాల్లో స్థిరపడ్డారు. వీరంతా ఈ కార్యక్రమానికి హాజరై తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. అప్పట్లో తమకు గురువులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో అలనాటి జ్ఞాపకాలు, అనుభూతులను ఒకరికొకరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు ప్రస్తుత విద్యార్థుల క్రీడా అవసరాల కోసం రూ.10,000 నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురాం రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, పైళ్ళ కృష్ణారెడ్డి, బంద్రు రాజ మల్లయ్య, అనంతుల బుచ్చిరెడ్డి, భాస్కరరావు, మధురవాణి హాజరయ్యారు. కార్యక్రమంలో దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**ఆర్థిక నేరాలపై సాంకేతికతను వినియోగించి త్వరిత గతిన ఛేదించాలి.**

**నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి.**

**ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలి, అమలు చేయాలి.**

**సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలి.**

**ఎన్నికల వేళ అక్రమ నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు సరఫరా జరగకుండా చూడాలి.**



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): సోమవారం నారాయణపేట జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌లి నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులు, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ అంశాల పై ఎస్పీ సమీక్షించారు. అలాగే ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేటట్లు చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం అదెలా చూడాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జన సామర్థ్యం గల ప్రదేశాలలో విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా లో అక్రమ గంజాయి రవాణా, మట్కా ,జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి దొంగిలించిన సొత్తును బాధితులకు అందించాలన్నారు. మున్సిపల్ ఎన్నికలలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సున్నితమైన గ్రామాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్స్ (NBWs)ను వెంటనే అమలు చేయాలని, రౌడీ షీటర్స్, పాత నేరస్తులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలకు ఆస్కారం లేకుండా ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేసి, వెపన్స్ డిపాజిట్ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, మహిళలు, వృద్ధులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ నిరంతరం తనిఖీలు నిర్వహించి నగదు, మద్యం, ఇతర ప్రలోభకర వస్తువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని పోలీస్ విభాగాలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడాలని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. జిల్లా మున్సిపాలిటీల పరిధిలో, మరికల్ కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించ డానికి ముందస్తు గత మూడు సంవత్సరాల నుండి ఎక్కువగా జరిగిన రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ మరియు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ ను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలను రోడ్డు భద్రతా మీటింగులో చర్చించి సంబంధిత అధికారులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారకు సూచికలను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, సైదులు, భగవత్ రెడ్డి ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, సునీత, రాజు, రాముడు, బాలరాజు, రాజశేఖర్, రాములు, భాగ్యలక్ష్మి రెడ్డి, నావీ నవీద్, అశోక్ బాబు, పురుషోత్తం, గాయత్రి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి ఐదువేల 454 కోట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్




హైదరాబాద్ (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 02 : తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2025-26 సంవత్సరానికి గరిష్ట స్థాయిలో రూ. 5,454కోట్ల నిధుల కేటాయింపు జరిగిందనిరైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే సహాయ మంత్రి వి. సోమన్న తో కలిసి 2026 బడ్జెట్ ముఖ్యాంశాల పై మీడియాతో వర్చువల్ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైలు నెట్‌వర్క్ అభివృద్ధి కోసం రూ. 47,984 కోట్లతో వివిధ రైల్వే ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని రైల్వేలకు కేటాయింపులతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే, సమాచార & ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్, న్యూఢిల్లీ నుండి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల ముఖ్యాంశాలపై విలేకరుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు .

తెలంగాణ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ కేటాయింపులోని ముఖ్యాంశాలు:

ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికిగాను తెలంగాణ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.5,454 కోట్ల బడ్జెట్ కేటాయింపులు మంజూరు అయ్యాయని తెలియజేశారు. 2009-14 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ. 886 కోట్లు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు 2009-14 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రానికి జరిగిన సగటు కేటాయింపులతో పోలిస్తే దాదాపు ఆరు రెట్లు పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ. 47,984 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయని ,తెలంగాణలోని రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100శాతం విద్యుదీకరించబడిందని తెలియజేశారు.

దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించారని, ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్ల లో మూడు హైదరాబాద్ నుండి ముగించడం / ప్రారంభించడం వలన ఇవి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరుస్తాయని. ఈ 3 హైస్పీడ్ రైల్ కారిడార్లు ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని, ఈ కారిడార్ ఒక త్రిభుజాన్ని ఏర్పరుస్తు విద్య, ఆరోగ్యం, వ్యాపారం మొదలైన వాటికి దోహదపడే ఆర్థిక వృద్ధి కారిడార్‌గా పనిచేస్తుందన్నారు. ఈ హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టడంతో హైదరాబాద్ - బెంగళూరు మధ్య ప్రయాణ సమయం 2 గంటలు, హైదరాబాద్ - చెన్నై 02.55 నిమిషాలు, హైదరాబాద్ - పూణే మధ్య ప్రయాణ సమయం 01.55 నిమిషాలు ఉంటుందని అంచనా.

ఈ నిరంతర ప్రయత్నం అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి, ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రంగా తెలంగాణ వృద్ధికి మద్దతు ఇస్తుందన్నారు..

# పాదచారుల భద్రతే లక్ష్యంగా స్కైవాక్ నిర్మాణం

## రాయదుర్గం టీ హబ్ మార్గంలో తొలి దశ పనులు



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 2: (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పాదచారుల భద్రతను మెరుగుపరచడంతో పాటు ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి టీ హబ్ వరకు తొలి దశ స్కైవాక్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించింది. ఈ స్కైవాక్ రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఐకియా ఫ్లైఓవర్, ఐటీసీఎల్ మీదుగా టీ హబ్ వరకు విస్తరించనుంది. ఐటీ కంపెనీలు, కార్యాలయాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పాదచారుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. స్కైవాక్ నిర్మాణంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగడంతో పాటు పాదచారులు ప్రమాదాలు లేకుండా రహదారి దాటే వీలు కలగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ రద్దీ సుమారు 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఎస్సీఎస్సీ సహకారంతో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టనున్నాయి. తొలి దశలో సుమారు 500 మీటర్ల పొడవు గల స్కైవాక్‌ను నిర్మించనున్నారు. అలాగే టీ హబ్ నుంచి మైండ్ స్పేస్ సీ గేట్ వరకు సుమారు 400 మీటర్ల పొడవైన అండర్‌పాస్ (టన్నెల్) నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఏఎల్ఏ) ద్వారా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) నుంచి ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపనున్నారు. భవిష్యత్తులో ఈ స్కైవాక్‌ను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ పనుల పురోగతిని జీహెచ్ఎంసీ, టీజీఐఐసీ, ఐఏఎల్ఏ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశాల ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు. సీపీ వెంట కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఐపీఎస్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి కుమార్, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్సీఎస్సీ సీఈవో నావెద్, రహేజా మైండ్ స్పేస్, సత్వ, దివ్యశ్రీ, ఫీనిక్స్ గ్రూప్ సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

# ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన అదనపు ఎస్పీ

## సమస్యల పరిష్కారానికి ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ



సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 2, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశాలపై సంబంధిత ఎస్. హెచ్. ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేకూర్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలకు పరిష్కారం లభించని సందర్భాల్లో ఎలాంటి భయాలు లేదా ఒత్తిళ్లకు లోనుకాకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం యాదాద్రి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు,యాదగిరిగుట్ట, భువనగిరి మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,ఇప్పటి వరకు వార్డుల వారీగా ఒక్కొక వార్డులో ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అందులో ఎంతమంది అభ్యర్థులు నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. విత్ డ్రా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల పార్టీలకు సంబంధించి ఫార్మ్- ఏ, ఫారం- బి సమర్పించారా అని ఆరా తీశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ పోటీలో ఉన్న అభ్యర్థులకు ఆల్ఫాబెటికల్ ఆర్డర్ ప్రకారం ఎన్నికల కమిషన్ ఇచ్చిన గుర్తులు కేటాయించాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రకియ నిష్పక్షపాతంగా , పారదర్శకత అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది..

**- మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి**

**- చేవెళ్లలో పలువార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం**



చేవెళ్ల,ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ స్థాయిలో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన అవసరమని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 14, 15, 16, 18 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున జరుగుతున్న ప్రచార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ ఆగిరెడ్డి, దేవర సమత వెంకట్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి ఆధ్వర్యంలో సాగుతున్న ఇంటింటి ప్రచారంలో ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని హస్తం గుర్తుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యలను గమనించి పరిష్కార మార్గాలు చూపగల నాయకత్వం కాంగ్రెస్ పార్టీలోనే ఉందన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమం వంటి అంశాల్లో కాంగ్రెస్ స్పష్టమైన దిశతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఆయా వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను తాను స్వయంగా భుజాన వేసుకుంటానని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనే ప్రతాప్ రెడ్డి, పడాల ప్రభాకర్, రవీందర్ రెడ్డి, జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మల్గారి మల్లారెడ్డి, భాసిద్, గంగి యాదయ్య అజిత్ (లియాకత్), బురాన్ సురేష్, పార్టీ కార్యకర్తలు,మహిళలు సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు : కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



అల్వాల్, ఫిబ్రవరి 2, (విజన్ ఆంధ్ర): అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటు న్నానని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్ యాదమ్మ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించబోయే డ్రైనేజీ పైప్ లైన్ పనులకు ఆమె శంకుస్థాపన చేసిన స్థానిక ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..స్థానిక ప్రజల అభ్యర్థన మేరకే యాదమ్మ నగర్ కాలనీలో 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డ్రైనేజీ పైప్ లైన్ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కాలనీలో ఈ వర్క్ ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉందని, ఎట్టకేలకు నేడు ఈ పనులు ప్రారంభమైనందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. అలాగే డ్రైనేజీ పనులు పూర్తి కాగానే సీసీ రోడ్డు పనులను కూడా ప్రారంభిస్తానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి రమేష్ గౌడ్, సూపర్ వైజర్ అనిల్, కాలనీ ప్రెసిడెంట్ విఠల్ రెడ్డి, యోగానంద్, సుధాకర్,సంపత్ కుమార్ , రాధా కృష్ణ,రామ్ మోహన్, భరత్ కుమార్,గీతా రెడ్డి స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాకు సీఎం రాక : పటిష్టమైన భద్రత ఏర్పాటు సిపి.

## ఏర్పాట్లను పరిశీలించిన కరీంనగర్ సిపి, చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 05 తేదీన పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కరీంనగర్ సిపి గౌస్ అలాం, చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం.ఏర్పాట్లను సోమవారం సభ ప్రాంగణాన్ని సమీక్షించారు. చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ సభా ప్రాంగణం, హెలిపాడ్ మరియు పార్కింగ్ స్థలాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పోలీస్ కమిషనర్ (సీపీ) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణ మ్యాప్ ఆధారంగా భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, బారికేడ్ల నిర్మాణ శైలిని సీపీ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బారికేడ్ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు మరియు భౌగోళిక పరిస్థితులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వివరించారు. ుట్రాఫిక్ & పార్కింగ్: సభకు వచ్చే వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సీపీ స్పష్టం చేశారు. ుఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె షాహిద్ వరక అజిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2( విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ యందు ప్రవేశపెట్టిన2026-2027 వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి అన్యాయం చేస్తున్నది. 12 ఏళ్ల మోడీపాలనలో విద్యా రంగానికి కేటాయింపులు తగినమొత్తంలో జరగటంలేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్ లో శాతంలో పెరుగుదల లేదు. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు మేధావులు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు.తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్న విద్యాసంస్థలను కేటాయించకుండా రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించకుండా అడుగడుగునా మొండి వైఖరిని ప్రదర్శిస్తుంది. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న కూడా తెలంగాణకి రావలసిన నిధులు హక్కుల గురుంచి నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నది. రాజకీయ ప్రసంగాలు చేయడంలో ముందు వరుసలో ఉండే బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని ఉంటూ.. తెలంగాణలో ఉన్న విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారు.గత సంవత్సరం బడ్జెట్ 48,21,000,ల కోట్లు కాగా విద్యకు కేటాయించింది 1,28,628 కోట్లు, మొత్తం బడ్జెట్ లో 2.6 శాతం మాత్రమే. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద మధ్యతరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మిగులుతుందఅని అన్నారు

# రాయపోల్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌కు మెరిట్ సర్టిఫికెట్

రాయపోల్, ఫిబ్రవరి 02: సిద్దిపేట జిల్లా రాయపోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సుగంధలతకు తెలంగాణ ప్రభుత్వం మెరిట్ సర్టిఫికెట్ ప్రదానం చేసింది. 2025-26 విద్యా సంవత్సరంలో నిష్ఠతో, అంకితభావంతో విధులు నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించింది. పాఠశాల నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించినందుకుగానూ సుగంధలతను పాఠశాల విద్యాశాఖ అభినందించింది. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఈ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్, జేడీ వెంకట నర్సమ్మ, రాష్ట్ర గెకో శిరీష, జిల్లా గెకో నర్మద పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) : ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడ ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.

పరీక్షల నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 200 పరీక్ష కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం, 70,171 మంది రెండవ



సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకు సంబంధించి 31 ప్రశ్నపత్రాల స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు పరీక్షల సమయంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు తగిన సంఖ్యలో బస్సులు నడపాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులతో మెడికల్ పాయింట్లు ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. అవసరమైన ఫర్నీచర్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పోస్టల్ శాఖ అధికారులు జవాబు పత్రాలను సక్రమంగా రిసీవ్ చేసుకునేలా చూడాలని, పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు, టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, పోలీస్, పోస్టల్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసే విధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**ఎస్ ఐ ఆర్ సర్వేను పూర్తి చేయడంపై**
**అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- ఎస్ ఐ ఆర్ ) సర్వే ప్రక్రియను త్వరగా పూర్తిచేసే విధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తిచేయడంలో అనుసరించాల్సిన వివిధ అంశాలను గురించి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తూ క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ సర్వే జరుగుతున్న తీరును అధికారులు, తహసిల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఒకటైన వరంగల్ పశ్చిమ లో ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియ తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాల పరిధిలో బి ఎల్ వో లు త్వరగా మ్యాపింగ్ పూర్తి చేసేందుకు వెరిఫికేషన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎస్ ఐ ఆర్ సర్వే మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు




వెరిఫికేషన్ అధికారులుగా జిల్లా అధికారులను నియమించినట్లు తెలిపారు. సర్వే పురోగతి సాధించే విధంగా ఆర్డిఓ రాథోడ్ రమేష్, తహసిల్దార్ రవీందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎస్ ఐ ఆర్ సర్వేలో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని, మ్యాపింగ్ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నేరుగా బిఎల్ఓ లతో మాట్లాడడానికి, ఓటర్లు తమకు కలిగిన సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ నూతనంగా బుక్ ఎ కాల్ విత్ బిఎల్వో అనే నా మాడ్యూలను ప్రవేశపెట్టింది. 1950 టోల్ ఫ్రీ నెంబర్ లేదా ecinet.eci.gov. in లేదా ఏసీనెట్ అప్ ను సంప్రదించ వచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, పాల్గొన్నారు.

# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర ): కొత్తగూడెం: రైతులకు స్థిరమైన నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్ డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000/- తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్ కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరశీ గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు



కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశు పోషణ పక్షుల పెంపకం చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**
**జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**
**ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ): మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట




పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హనుమకొండ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ పాల్గొన్నారు.

# ఆర్ కె పురం రెయిన్ బో ఫుట్ బాల్ టీం నూతన కమిటీ ఎన్నిక

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2, (విజన్ ఆంధ్ర): రామకృష్ణా పురంలో సోమవారం రెయిన్ బో ఫుట్ బాల్ టీం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడుగా శివకుమార్, ఉపాధ్యక్షుడుగా ఎస్.ఆర్ శివశంకర్, కార్యదర్శిగా ఎల్ దీనన్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా డి. డెంజిల్, ట్రెజరర్, మేనేజర్ శ్యాం సుందర్, ఎం.స్టాలిన్, కోచ్ లుగా డి.నిరంజన్(డిమి), సి. వినోద్ కుమార్, డిఎల్ శైలేష్, ఎం.నరేష్, ఎం. శైలేందర్ ఎన్నికైనారు.



# హనుమాన్ వ్యామశాల వద్ద పార్కు పనులను వెంటనే నిలిపివేయాలి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 2, (విజన్ ఆంధ్ర): ఓల్డ్ మల్కాజిగిరి హనుమాన్ వ్యాయమశాల వద్ద చేపట్టిన పార్కు పనులను వెంటనే నిలిపివేయాలని స్థానికులు కోరారు. సోమవారం పాత మల్కాజిగిరి బస్తీ వాసులు,మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చేపడుతున్న పార్కు పనులను వెంటనే నిలిపివేయాలని కోరారు. అలాగే, ఇక్కడ కమ్యూనిటీ హాల్ మాత్రమే నిర్మించాలని స్థానికులు, జోనల్ కమిషనర్‌ను కోరారు. దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ మాట్లాడుతూ స్థానికులు అభ్యంతరం దృష్ట్యా, ఈ సమస్యపై విచారణ జరిపి, తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్,గిరి రామకృష్ణ, సంకూరి సైదులు, తోట శంకర్, కొమరవెల్లి బాబు రావు, జి.శ్రీనివాస్,సతీష్, బాబయ్య, రాజశేఖర్, ఎం.ఆంజనేయులు గౌడ్, నల్లవెల్లే లక్ష్మణ్,చక్రవర్తి, ఎం.శంకర్ గౌడ్,బి.అశోక్ గోకర్, ప్రేమ్,ధర్మ తేజ గౌడ్ ఇ.దశరథ్,మోహన్,అజయ్ గౌడ్, ఎం.జెమిని, ఎం. శ్రీను, భూదేవి, సుశీల,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత: టీ.ఉషారాణి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2,(విజన్ ఆంధ్ర): మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు మల్కాజిగిరి కమిషనరేట్ మహిళా భద్రత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. ఉషారాణి స్పష్టం చేశారు. మల్కాజిగిరి కమిషనరేట్‌లోని మహిళా భద్రత డీసీపీ పర్యవేక్షణలో సోమవారం ఎల్‌బీ నగర్‌లోని సీపీ క్యాంప్ ఆఫీస్‌లో ఈవ్-టీజర్లకు కౌన్సెలింగ్ సెషన్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి కమిషనరేట్ మహిళా భద్రత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, బాలికలు, మహిళలను వేధించే వారెవరినీ పోలీసులు వదిలిపెట్టరని, మహిళలు భయం లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, మెట్రో స్టేషన్‌లు, పాఠశాలలు, కళాశాలలు, కూరగాయల మార్కెట్‌లు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో షీ టీమ్‌లు సాధారణ దుస్తుల లో మోసపూరిత ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయని ఆమె తెలిపారు. మహిళలను మ వేధించే వ్యక్తులను సరైన ఆధారాలతో పట్టుకుని, కోర్టుల ముందు హాజరు పరుస్తున్నారని, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ అందిస్తున్నామన్నారు. ఈ మధ్య కాలంలో మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడిన మొత్తం 81 మంది నేరస్థులను (64 మంది మేజర్లు మరియు 17 మంది మైనర్లు) షీ టీమ్స్ అరెస్టు చేశాయని ఆమె వెల్లడిం చారు. ఎల్ బీ నగర్‌లోని సీపీ క్యాంప్ ఆఫీస్‌లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో, ప్రొఫెషనల్ కౌన్సెలర్ల సహాయంతో కౌన్సెలింగ్ అందించామని చెప్పారు. ఇంకా, ఈ నెల 1 నుండి 15 వరకు మొత్తం 97 ఫిర్యాదులు అందాయి.

ఫిర్యాదుల స్వభావం: ఫోన్ కాల్స్ ద్వారా వేధింపులు - 17, సోషల్ మీడియా అప్లికేషన్ల ద్వారా వేధింపులు - 36, ప్రత్యక్ష/శారీరక వేధింపులు - 44

తీసుకున్న చర్యలు: క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి - 9

చిన్న చిన్న కేసులు నమోదు చేయబడ్డాయి - 29, కౌన్సెలింగ్ అందించబడింది - 52 మంది

ముఖ్యమైన కేసులు: స్త్రీలపై వేధింపులు, వ్యక్తిగత ఫోటోలను అప్‌లోడ్ చేస్తామని బెదిరించారు:

ఎస్ హెచ్ టీం అందుకున్న ఫిర్యాదు ఆధారంగా, ఒక యువతి తన సహోద్యోగి పదేపదే తనపై సంబంధం పెట్టుకోవాలని ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదు చేసింది. తరువాత, అతను మరో మహిళతో కూడా సంబంధం కలిగి ఉన్నాడని ఆమెకు తెలిసింది. ఇది వివాదాలకు దారితీసింది. వారు జూన్ 2024లో విడిపోయారు. ఆ తర్వాత, ఇద్దరూ వేర్వేరు కంపెనీలలో చేరారు. సుమారు మూడు నెలల క్రితం, నిందితుడు ఫిర్యాదుదారు ప్రస్తుతం




పనిచేస్తున్న కార్యాలయంలో చేరాడు మరియు ఆమెను వివాహం చేసుకోవాలని బలవంతం చేయడం ప్రారంభించాడు. ఆమె నిరాకరించడంతో, ఆమెను బ్లాక్ మెయిల్ చేయడానికి, వేధించడానికి ఆమె వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియా లో అప్‌లోడ్ చేస్తానని బెదిరించాడు. షీ టీమ్ వెంటనే చర్య తీసుకుందన్నారు. పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించామని చెప్పారు.

రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా మహిళను వేధించారు

షీ టీమ్‌కు అందిన ఫిర్యాదు ఆధారంగా, ఒక ప్రైవేట్ కంపెనీలో విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి రోడ్డుపై తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఒక మహిళ ఫిర్యాదు చేసింది. నేరస్థులు ఆమె చెవిపై కొట్టి వెంటనే అక్కడి నుండి పారిపోయారు. ఫిర్యాదు మేరకు షీ టీమ్ వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసింది.

కాలేజీ విద్యార్థినిని వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

షీ టీంకు అందిన ఫిర్యాదు ఆధారంగా, ఒక కళాశాల విద్యార్థి తండ్రి తన కుమార్తె కళాశాలకు వెళ్లేటప్పుడు నిరంతర వేధింపులను ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ చదువుతోంది. ఉదయం వేళల్లో బస్ స్టాప్ నుండి ప్రతిరోజూ ఆమె కళాశాల బస్సు ఎక్కుతుంది. గత కొన్ని నెలలుగా గుర్తు తెలియని మధ్య వయస్కుడైన వ్యక్తి క్రమం తప్పకుండా బస్టాప్‌కు వచ్చి విద్యార్థినిని అనుసరిస్తున్నాడు. అతను ఆమెను అసభ్యకరమైన వ్యాఖ్యలు, అనుచిత పదాలతో వేధించాడు. దీంతో బాధితురాలు తీవ్ర భయం, మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురైంది. సమాచారం మేరకు షీ టీం వెంటనే చర్య తీసుకుంది. పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించిందన్నారు.

ఒక యువతిని వేధించినందుకు పెట్టీ కేసు నమోదు:

షీ టీంకు అందిన ఫిర్యాదు ఆధారంగా, ఒక యువతి గుర్తు తెలియని వ్యక్తి తనను నిరంతరం వెంబడిస్తున్నాడని, భయంగా ఉందని బాధితురాలు తెలిపింది. తనకు సహాయం కోసం చేయాలని ఆమె షీ టీంను సంప్రదించింది. నేరస్థులను పట్టుకోవడానికి షీ టీం వెంటనే పాఠశాల ప్రాంతంతో సహా కీలక ప్రదేశాలలో ఆపరేషన్ నిర్వహించింది. నిందితులను గుర్తించి అరెస్టు చేశామని తెలిపారు. దీనిపై సంబంధిత విభాగాల కింద పోలీస్ స్టేషన్‌లో ఈ-పెట్టీ కేసు నమోదు చేశామన్నారు.

అవగాహన కార్యక్రమాలు:

ఈ నెలలో 2026 జనవరి 1 నుండి 15 వరకు, మల్కాజ్‌గిరి షీ టీమ్స్ 36 అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, మహిళలకు సంబంధించిన చట్టాలు, హక్కులు, నేరాలు మరియు భద్రతా జాగ్రత్తలపై సుమారు 4,566 మందికి అవగాహన కల్పించాయి.

మెట్రో రైలు డెకాయ్ ఆపరేషన్లు: మెట్రో రైళ్లలో నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్లలో, మహిళలు మాత్రమే ఉండే కంపార్ట్‌మెంట్లలో 3 మంది పురుషులు ప్రయాణిస్తున్నట్లు కనుగొనబడింది. వారికి మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా జరిమానాలు విధించబడ్డాయి. వేధింపులను ఎదుర్కొంటున్న మహిళలు వెంటనే మల్కాజ్‌గిరి వాట్సాప్ నంబర్ 8712662111 లేదా సంబంధిత ప్రాంతం షీ టీమ్ నంబర్‌ల ద్వారా షీ టీమ్‌లను సంప్రదించాలని సూచించారు

బేగంపేట 8712665300
జవహర్‌నగర్ 8712662601
ఎల్‌బి నగర్ 8712662602
మల్కాజ్‌గిరి 8712662603
మేడిపల్లి 8712662600
వనస్థలిపురం 8712662604
ఉప్పల్ 8712665299

మహిళలు భయం లేకుండా సంఘటనలను నివేదించమని ప్రోత్సహించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ షీ టీమ్స్ పి. వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఎం. ముని, అడ్మిన్ ఎస్ ఐ రాజు, షీ టీమ్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రసార సాధనాలు, దిన పత్రికలలో వచ్చే అభ్యర్థుల ప్రచారంపై ప్రత్యేక నిఘా

### మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అలోక్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రసార సాధనాలు, దినపత్రికలలో వచ్చే అభ్యర్థుల ప్రచారంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అలోక్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్ ను సందర్శించి రికార్డులు, పత్రికలలో వచ్చే అభ్యర్థుల ప్రచార శీర్షికలను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా అభ్యర్థుల ప్రచారంపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచార సభలకు, ర్యాలీలకు, ప్రకటనలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలపై సందేహాలు, అభ్యంతరాలు, పూర్తి వివరాలకు 8328129551 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైజనింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, మీడియా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురి బల్దియాపై అడ్లూరి నజర్...

## గెలుపు గుర్రాలకే టిక్కెట్లు. అసమ్మతి రాగానికి చెక్..

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లా ధర్మపురి బల్దియాపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. తాను అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఏకైక మున్సిపాలిటీ కావడంతో ధర్మపురి బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా అందర్నీ సమన్వయం చేస్తూ పావులు కదుపుతున్నారు. ధర్మపురి మున్సిపాలిటీ లో 15 వార్డులుండగా 14,035 మంది ఓటర్లున్నారు. నామినేషన్లు ముగిసి ఉపసంహరణకు మంగళవారం వరకూ గడువున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒక్కటి రెండు చోట్ల తప్ప అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిసింది. పార్టీ టికెట్ ఆశిస్తూ నామినేషన్లు వేసిన అభ్యర్థులను సమావేశపరిచి ఒక్కో వార్డు వారీగా గెలుపు అవకాశాలను వివరిస్తూ రెబల్స్ కు తావులేకుండా బరిలో నిలిచే అభ్యర్థులను వ్యూహాత్మకంగా ఖరారు చేసినట్లు సమాచారం. గ్రౌండ్ రిపోర్ట్ ఆధారంగా గెలుపు గుర్రాల ఎంపిక జరిగినట్లు చెబుతూ టికెట్టు ఆశించి బంగపడ్డ ఒక్కరిద్దరు సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులతో సముచిత స్థానం కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

కాగా జగిత్యాల జిల్లాలో అయిదు మున్సిపాలిటీలు ఉండగా జిల్లా



మంత్రిగా, ఆయా బల్దియాల ఎన్నికల ఇన్చార్జిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాటిపై కూడా దృష్టి నిలపాల్సివుండటం మరోవైపు నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రిగా మున్సిపల్ ఎన్నికల్లో అడ్లూరి బిజీబిజీగా ఉండనున్నారు. ఇంటగెలిచి రచ్చ గెలవాలనే సూత్రంగా ధర్మపురి మున్సిపాలిటీలో ఘనవిజయంపై తొలుత దృష్టి నిలిపారు. 2020 లో జరిగిన గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీగా జరిగిన పోరులో 8-7 సీట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.

ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం, ధర్మపురి టెంపుల్ సిటీ అభివృద్ధికై కంకణబద్ధులై పట్టణానికి అధికనిధులు వెచ్చిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ ఎన్నికల్లో కనీసం12 సీట్లు గెలవాలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు15 సీట్లను క్లీన్ స్వీప్ చేసి అడ్లూరికి బహుమతిగా ఇస్తామని స్థానిక నేతలు గంటాపథంగా చెబుతున్నారు. కాగా ధర్మపురి మున్సిపల్ చైర్మన్ స్థానం మొదటిసారిగా జనరల్ మహిళకు కేటాయించడంతో బరిలో జిల్లాస్థాయి నాయకులు తమ సతీమణులను పోటీలో నిలపడం ఎన్నికలను మరింత రంజుగా మారుస్తోంది. ధర్మపురి కేంద్రంగా 2027 గోదావరి నది పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో మున్సిపల్ పీఠం అందరినీ ఊరిస్తోంది.



## పొరపాటు లేకుండా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల పరిధిలోని తహసిల్దార్, బూత్ స్థాయి అధికారులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. 2002 సంవత్సరం ఓటరు జాబితాలో పేరు ఉంది 2025 ఓటరు జాబితా అదే పేరు ఉండి వారి కుటుంబ సభ్యులు, కూతుర్లు, కుమారుల పేర్లు 2025 జాబితాలో ఉంటే మ్యాపింగ్ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమ పోలింగ్ కేంద్రం పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని, బి. ఎల్. ఓ. సూపర్ వైజర్లు, తహసిల్దార్లు పర్యవేక్షించాలని, సమగ్ర సవరణపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఫారం 6, 7, 8 దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు.



మండలాల వారిగా సమీక్ష నిర్వహించారు.

అనంతరం తహసిల్దార్లతో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదాబైనమాలను సమీక్షించారు. భూ భారతిలో పట్టా మార్పిడి, విరాసత్ కొరకు వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. గత రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో వెళ్ళి రికార్డులు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. సాదాబైనమా క్రింద వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించాలని, భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదాబైనమాల దరఖాస్తులలో పురోగతి సాధించాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా పరిష్కరించి జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్స్ ముద్రణపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు.



ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ఎన్నికల నోడల్ అధికారులు శ్రీనివాసరావు, రమేష్ బాబు, శ్రీనివాస్, శిక్షకులు, పాల్గొన్నారు.

## అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా నగరపాలక సంస్థ కార్యాలయం లోఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ ల ఉపసంహరణ పై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం దరఖాస్తు



చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ట్రైనీ నోడల్ అధికారి డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి,సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి శిక్షకులు, పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): త్వరలో జరగబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని బీసీ కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనీ బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి.రహదారులు మరియు భవనముల శాఖ ప్రాంగణంలో బీసీ జేఏసీ రైట్స్ స్టేట్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ అన్ని బీసీ కుల సంఘాలు, సంఘాల పోరాటాల ఫలితంగానే మహబూబ్నగర్ మేయర్ గా బీసీలకు అవకాశం దక్కిందని అదే తరహాలో అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించి అలాగే తొలి ఉప మేయర్ గా కూడా దళితులకు కేటాయించాలని అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్త పర్యటన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ లోఎందుకు బీసీలకు కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించలేదని అందుకు తగిన గుణపాఠం ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో చూపెడతామని అన్ని జనరల్ స్థానాలలో పార్టీలకతీతంగా బీసీ నాయకులను గెలిపించుకొని తీరుతామన్నారు. కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్మరి కులానికి




ఎలాంటి ప్రాతినిధ్యం దక్కలేదని కార్పొరేషన్ పదవుల్లో అయినా తమ కులానికి ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సమితి పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, మేదరి సంఘం కార్యదర్శి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకుడు సింగిరెడ్డి పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రెబల్స్ అభ్యర్థులకు హై కామాండ్ హెచ్చరిక

**సహకరించకుంటే సస్పెండ్ చేస్తాం.**
**బిజెపి బీఫామ్ ఇచ్చిన అభ్యర్థులనే గెలిపించండి.**
**రెబల్‌గా పోటీ చేస్తే 15 ఏళ్లపాటు పార్టీ నుండి సస్పెండ్**
**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు స్పష్టత**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బి.ఫాం ఇచ్చిన అభ్యర్థులు మాత్రమే ఎన్నికల బరిలో ఉండాలి. బిజెపి రెబల్ గా నామినేషన్లు వేసిన అభ్యర్థులు బిజెపి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా తక్షణమే నామినేషన్లను ఉపసంహరించుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు హెచ్చరించారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "అనేక సర్వే నివేదికల ఆధారంగా, సామాజిక పరమైన అంశాలతో, పార్టీ ప్రత్యేక అంశాలతో గెలిచే అవకాశాలు ఉన్నాయన్న అభ్యర్థులకే పార్టీలోని ముఖ్యమైన వారు సామూహికంగా కలిసి టిక్కెట్లు ఖరారు చేయడం జరిగింది. టిక్కెట్ రానివాళ్లు బాధపడడం సహజం. గత అనేక సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం గెలుపు కోసం పనిచేస్తున్న కార్యకర్తలు వారిని పార్టీ గుర్తుంచుకుంటుంది. పార్టీ కార్యకర్తల కృషి, బిజెపి పట్ల ప్రజలకున్న విశ్వాసంతోనే గ్రామ పంచాయతీ ఎన్నికలలో పార్టీ ఘనవిజయాలను సాధించింది. మున్సిపల్ ఎన్నికల్లో కూడా కార్యకర్తల కృషితో



ప్రజల మద్దతుతోనే పార్టీ మున్సిపల్ ఎన్నికలలో విజయ పరంపర కొనసాగిస్తుందన్న విశ్వాసం రాష్ట్ర పార్టీకి పూర్తిగా ఉంది.నామినేషన్లను ఉపసంహరించుకుని వారి డివిజన్లు, వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలి"అని కోరారు.పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా రెబల్ అభ్యర్థులుగా పోటీ చేస్తే మాత్రం పార్టీ రాష్ట్ర నాయకత్వం సీరియస్ గా పరిగణిస్తుందని తెలిపారు.ఎవరైనా నామి నేషన్లను ఉపసంహరించుకోకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేయాల నుకుంటే వాళ్లను 15 ఏళ్లపాటు పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులోనూ అలాంటి వారిని తిరిగి బీజేపీలో చేర్చుకునే ప్రసక్తే లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు స్పష్టం చేశారు.

## అభ్యంతరాల పరిష్కారంలో నిబంధనలు పాటించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 02,(విజన్ ఆంధ్ర): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లపై అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హులైన అభ్యర్థుల జాబితా తయారు చేయాలని, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 క్రింద పట్టణంలో చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి, వచ్చే వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం చేపట్టిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

### మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్‌లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు .పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద




స్ట్రాంగ్ రూమ్‌లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## జూలూరుపాడు పిహెచ్సిని అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

జూలూరుపాడు ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల కేంద్రంలో జూలూరుపాడు పిహెచ్సి నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డి ఎం హెచ్ వో డా తుకారం రాథోడ ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ , ఆస్పత్రి సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని రోగుల పట్ల జాగ్రత్తలు వహించాలి. మంచి వైద్య సేవలో అందించాలీ అని సూచించారు. అదేవిధంగా అన్ని రికార్డులు కూడా పరిశీలించారు. సమయానికి ఆసుపత్రిలో ఉన్నా రోగులను సిబ్బంది విధి విధానాలు అడిగి తెలుసుకున్నారు. రోగులు సిబ్బంది పట్ల సానుకూలంగా స్పందించడంతో సిబ్బంది పనితీరును జిల్లా వైద్యాధికారి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి జూలూరుపాడు మండల పీహెచ్సీ వైద్యాధికారి డా వెంకటేశ్వర్లు. ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.